నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 11.2°

పెద్దపల్లి

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntpdpl.com పేజీలు : 16


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్

పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న కేసీఆర్

- ₹40వేల కోట్లతో సంక్షేమ పథకాలు
- ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ
- 99మందికి 'కల్యాణలక్ష్మి', 'షాదీముబారక్' చెక్కుల పంపిణీ

.. 16లో



లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో స్పెషల్
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం

సండే స్పెషల్

..మధ్యపేజీలో

'తీరైన సంపద ఎవరింట నుండు..

దినదినం ముగ్గున్న లోగిళ్లనుండు.. మురిపాలొలుకు ముంగిళ్లలోనా.. మూడు పువ్వులు ఆరు కాయళ్లు కాయా..' అంటూ తెలుగు లోగిళ్లలో ముగ్గు ప్రాముఖ్యతను వర్ణించాడో ఓ సినీ కవి! ఏ ముంగిలిలోనైతే నిత్యం ముగ్గు ఉంటుందో ఆ ఇంట్లో సిరిసంపదలు తులతూగుతాయని ఆయన భావన! అవును మన తెలుగిళ్లలోనే కాదు, ప్రపంచంలోని ఏ హిందువు ఇంటి వాకిలి చూసినా ముగ్గు కనిపిస్తుంది! ఇది మన పూర్వీకుల నుంచీ సంప్రదాయంగా వస్తున్నది! ఒకప్పుడు ఖగోళ శాస్త్రాన్ని విషదీకరించిన ఈ ముగ్గు, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్నది! ఆధునికతను రంగరించుకొని రంగుల సింగారం ఒలకబోస్తున్నది! ముఖ్యంగా సంకురాత్రి వచ్చిదంటే లోగిళ్లలో సప్తవర్ణాల హరివిల్లు విరబూస్తుంది!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

జీడీకే-1లో విషవాయువులు

- అధికారుల అప్రమత్తతో కార్మికులకు తప్పిన ముప్పు
- రంగంలోకి దిగిన నాలుగు రెస్క్యూ టీంలు
- రాత్రి దాకా లీకైన ప్రాంతం గుర్తింపు
- కొనసాగుతున్న రక్షణ చర్యలు

14



గనిలోకి వెళ్తున్న రెస్క్యూ టీం

30లోగా 'భగీరథ' బల్క్ వాటర్ ఇవ్వాలి



మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి, పాల్గొన్న మంత్రులు, ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యేలు దాసరి, పుట్ట, తదితరులు

.. వివరాలు 2లో

- 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ నిర్వహించాలి
- సకాలంలో ఇంట్రావిలేజ్ పనులు పూర్తి కావాలి
- ఎల్‌ఎండీ నుంచి 664 హాబిటేషన్లకు సరఫరా చేయాలి
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు తుమ్మల, ఈటలతో కలిసి సమీక్ష
- సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా, ఎమ్మెల్యేలు హాజరు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : మంత్రి ఈటల రాజేందర్

30లోగా 'భగీరథ' బల్క్ వాటర్ ఇవ్వాలి



మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈ నెల 30లోగా బల్క్ వాటర్ అందించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ముఖ్య మంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిషన్ భగీరథ ఇంజినీర్లతో కలిసి ఎల్‌ఎండీ వద్ద నిర్మించిన మిషన్ భగీరథ రా వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకాలనీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతిపై సంబంధిత ఇంజినీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరూ ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మిషన్ భగీరథ పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని తెలిపారు. తాగునీటి కోసం ప్రతిరోజూ కష్టాలు అనుభవిస్తున్న మహిళలకు ఇచ్చిన మాటను త్వరలోనే నిలబెట్టుకోబోతున్నారని చెప్పారు. రూ 21 వేల కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని 24 వేల ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని సెగ్మెంట్ల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఎల్‌ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామన్నారు. ఎల్‌ఎండీ వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటారు పంపుల బిగింపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని 230 హ్యాబిటేషన్లకు జనవరి 22న బల్క్ వాటర్ ట్రయల్ రన్ నిర్వహిస్తామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291 హ్యాబిటేషన్లకు ఎల్‌ఎండీ నుంచి సరఫరా జరుగుతుందనీ, ఈ సెగ్మెంట్‌లో పెండింగ్‌లో ఉన్న 7–8 కిలో మీటర్ల పైప్‌లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అదనపు టీంలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25 న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని 133 హ్యాబిటేషన్లకు ఈ నెల 25న ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయ్యాయనీ, ట్రయల్ రన్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 108 గ్రామాలకు తాగునీరు అందించేందుకు 8 కిలోమీటర్ల పైపులైన్ మిగిలి ఉందనీ, దానిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఈ నెల 25న ట్రయల్‌రన్ నిర్వహించాలని ఆదేశించారు. రామగుండం నియోజకవర్గంలోని 50 హ్యాబిటేషన్లకు నీరు అందించేందుకు 20న ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు 25న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 468 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయ్యాయనీ, 15న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లలో 25న ట్రయల్‌రన్ నిర్వహించాలన్నారు. డబ్బా సెగ్మెంట్లలో జనవరి 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ట్రయల్ రన్‌లు నిర్వహించినపుడు సంబంధిత శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు చేరిన తర్వాత ఇంట్రావిలేజ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పైపులైన్ల నిర్మాణం ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు కొత్త ఎస్‌ఎస్ఆర్ రేట్ల ప్రకారం మంజూరు ఇవ్వాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడు తూ కొత్తగా జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణా నికి అవసరమైన భూమి కొత్త చట్టం ప్రకారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్ పరిశీలించారు.

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: మంత్రి ఈటల

మిషన్ భగీరథ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష తర్వాత వచ్చిన ఆయన మిషన్ భగీరథ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ నెలాఖరులోగా అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్స్ నిర్వహించి బల్క్ వాటర్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. పథకం రెండో దశలో చేపట్టిన అంతర్గత పైప్‌లైన్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే వానా కాలంలోగా అన్ని గ్రామాలకు శుద్ధ జలాలను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత పనులు చేపట్టిన ఏజెన్సీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పరిష్కరించాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి సూచించారు. నిరంతరం పనిచేసి అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలని అధికారులను కోరారు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ శుద్ధ జలం అందిస్తేనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, దాసరి మనోహర్‌రెడ్డి, కే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ ఇన్‌చార్జి కలెక్టర్ శరత్, సీపీ కమలాసన్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్ రెడ్డి, ఎస్ఈ జగన్మోహన్‌రెడ్డి, ఎస్ఈలు అమరేంద్ర, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కును అందిస్తున్న ఈశ్వర్

ధర్మారం: కటికెపల్లి గ్రామానికి చెందిన కుశనపల్లి రూపకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం అందజేశారు. రూప అనారోగ్యంతో దవాఖానలో చికిత్స తీసుకుంది. ఈ క్రమంలో సాయం కోసం చీఫ్ విప్‌ను కోరగా, ఆయన సిఫారసు మేరకు రూ. 25 వేలు మంజూరయ్యాయి. ఈ క్రమంలో సంబంధిత చెక్కును శనివారం ధర్మారంలో బాధితురాలికి అందజేశారు.

ఒకరి ఆత్మహత్య

ఎలిగేడు: ఆర్థిక ఇబ్బందులతో సుల్తాన్‌పూర్‌లో శనిగరం లక్ష్మీరాజం (50) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు జూలపల్లి హెడ్ కానిస్టేబుల్ బూస రవి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీరాజం తనకున్న 25 గుంటల భూమి సాగు చేస్తూ, కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంతో పెళ్లీడుకొచ్చిన కూతురుకు వివాహం ఎలా చేయాలో అర్థంకాక, ఇటు పేదరికం వెంటాడుతుండంతో తీవ్ర మనస్థాపం చెంది శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు 108లో సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. లక్ష్మీరాజంకు భార్య లక్ష్మి, కూతురు, కొడుకు ఉన్నారు.

ఖాజీపల్లిలో పశువైద్య శిబిరం

జ్యోతినగర్: ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఖాజీపల్లిలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సోమారపు లావణ్య ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్యులు బాలాజీ, ఖాన్ గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఏజీఎం రఫీక్ ఉల్ ఇస్లాం, డీజీఎం జీవన్‌రాజు, విఠల్ తదితరులున్నారు.



మందులు అందిస్తున్న కార్పొరేటర్

ఇసుక అక్రమ రవాణాకు చెక్!

■ అడ్డుకట్టే లక్ష్యంగా పోలీసుల నిర్ణయం ■ గొల్లపల్లి వద్ద చెక్ పోస్టు ఏర్పాటు



సుల్తానాబాద్‌రూరల్: చెక్ పోస్టు వద్ద పోలీసుల విధులు

సుల్తానాబాద్‌రూరల్: స్థానిక మానేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా గొల్లపల్లి వద్ద పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా తుంగలో తొక్కి పలువురు అక్రమార్కులు ఇసుకను తోడేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు పడిపోవడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం సాండ్ టాక్సీ పాలసీని ప్రవేశ పెట్టి, మండలంలోని కదంబపూర్ మానేరు వాగు నుంచి ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఇసుక కావాల్సిన వారు పన్ను కట్టి తీసుకెళ్తున్నారు. అతి కొద్దిరోజుల్లోనే విధానం సత్ఫలితాలివ్వగా, ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరుతున్నది. అయితే పలువురు మాత్రం దొంగచాటున గొల్లపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. ప్రతి రోజూ దాదాపు 80 ట్రాక్టర్లలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరకు రవాణా చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు స్పందించారు. ఇసుక తోడేళ్ల భరతం పట్టేందుకు గొల్లపల్లి వద్ద ఇటీవలే చెక్ పోస్టు ఏర్పాటు చేసి, అక్కడే గుడారం ఏర్పాటు చేసుకొని నిఘా పెంచారు. నిత్యం ఇద్దరు పోలీసులు అందుబాటులో ఉండి పరిశీలిస్తుండగా, అక్రమార్కులు వణికిపోతున్నారు. చెక్‌పోస్టు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామసభల ముగింపు



ఎలిగేడు: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఎలిగేడు: మండలంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న భూ రికార్డుల ప్రక్షాళన ప్రత్యేక గ్రామసభలు శనివారం ముగిశాయి. ఎలిగేడు, లాలపల్లిలో శనివారం రెవెన్యూ అధికారుల ప్రక్షాళన గ్రామసభలు నిర్వహించారు. ఇందులో గతంలో దరఖాస్తులు చేసుకున్న రైతుల విరాసత్ పత్రాలను అందజేశారు. అలాగే తప్పొప్పులను సరి చేసి వన్‌బీ పత్రాలను అందించారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలుంటే తమ దృష్టికి తేవాలని తహసీల్దార్ ఆర్. సురేశ్ కోరారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ అమ్జద్, సర్పంచులు రాజనర్సయ్య, లావణ్య, ఉప సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, రాంరెడ్డి, వీఆర్ఓలు వెంకట్రావు, తిరుపతి, సురేశ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం..



కనుకులో శ్రమదానం చేస్తున్న వలంటీర్లు, ప్రజాప్రతినిధులు

సుల్తానాబాద్ రూరల్: మండలంలోని కనుకులలో శనివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరం 12 వ తేదీ వరకు కొనసాగనుంది. మొదటి రోజు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, రోడ్లను అనుకొని ఉన్న ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు చెత్తను ఏరివేసి కాల్చి వేశారు. ఇక్కడ సర్పంచ్ రౌతు బాపన్న, విద్యా కమిటీ చైర్మన్ సదయ్య, ఎంపీటీసీ నారాయణ, కో–ఆర్డినేటర్ ప్రభాకర్, ఉప సర్పంచ్ షేమ్మిమ్ బేగం, హైదర్, యువకులు ఉన్నారు.

మెనూ ప్రకారం బిల్లులివ్వాలి

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో మారిన మెనూకు అనుగుణంగా బిల్లులు చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని డీఈఓ వెంకటేశ్వర్‌రావుకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు శనివారం వినతి పత్రం అందజేశారు. స్కీం వర్కర్స్ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 17న ఒక్కరోజు నిరసనకు మద్దతు పలుకుతూ సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు పూసాల రమేశ్ మాట్లాడుతూ పదిహేనేళ్లుగా మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు లేకపోవడంతో నిర్వాహకులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేయాలని పేర్కొంటున్న 'మెనూ'కు అనుగుణంగా బిల్లులు పెంచాలని కోరారు. ఇక్కడ నాయకులు కొలిపాక స్వప్న, తీగల తిరుపతి, కట్కూరి స్వరూప, లంక విజయ, అంగడాల వెంకటేశ్, గూట్ల మల్లేశ్వరి, రాజయ్య, బీమోజు లలిత, సిరిసెట్టి తిరుపతి, బాలసాని ఎల్లమ్మ, మేకల యశోద తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అధ్యక్షుడిగా రాజేందర్

గోదావరిఖని టౌన్: ఎమ్మార్పీఎస్ ఏడో డివిజన్ అధ్యక్షుడిగా నక్క రాజేందర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు ఆ విభాగం కార్పొరేషన్‌శాఖ ప్రధాన కార్యదర్శి తగురం నాగరాజు, ఉపాధ్యక్షుడు కన్నూరి ధర్మేందర్, అధికార ప్రతినిధి ఉప్పులేటి శంకర్ తెలిపారు. శనివారం స్థానిక మలయాళ స్వామి ఆశ్రమంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవికుమార్, సమ్మయ్య, ఎంఎస్ఎఫ్ నాయకులు రజనీకాంత్, మాతంగి కుమార్, స్వామి ఉన్నారు.

ఆర్టీసీ బస్సుల రూట్ల మార్పు

ఎలిగేడు: ఎలిగేడు మండలం నారాయణపల్లి గ్రామం నుంచి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిన దృష్ట్యా కరీంనగర్ రెండో డిపోకు చెందిన ఎలిగేడు-జూలపల్లి, కాచాపూర్-వెంకట్రావుపల్లి ఆర్టీసీ బస్సులను యథావిధిగా కాట్నపల్లి మీదుగా ఎలిగేడు నుంచి జూలపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాలకు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు శనివారం తెలిపారు. అంతకు ముందు ఈ రెండు బస్సులు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి-సుల్తాన్‌పూర్ నుంచి ఎలిగేడు మీదుగా జూలపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల మీదుగా వెళ్లేవనీ, ప్రయాణికులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నర్సప్ప, నాయకులు

ధర్మారం: మండల కేంద్రంలో పద్మశాలీల కులదైవమైన మార్కండేయ స్వామి మాల ధారణకు సంబంధించిన పోస్టర్లను సంఘ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ మేరకు దీక్షల గురుస్వామి చిలుక నర్సప్ప ఇక్కడకు వచ్చి పద్మశాలి సంఘ నాయకుల సమక్షంలో ఆవిష్కరించి, అంతకు ముందు నంది మేడారంలోని మార్కండేయ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 21న అన్ని గ్రామాల్లో మార్కండేయ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందుకు గ్రామాలలోని పద్మశాలీ కులస్తులంతా ఈ నెల 9 నుంచి 11 రోజుల పాటు మాల ధారణ చేయాలని సూచించారు. జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఇక్కడ పద్మశాలి సంఘం ధర్మారం పట్టణ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల రాజన్న, గౌరవాధ్యక్షుడు గోనె దేవయ్య, నాయకులు కుంట రాజు, దేవసాని సత్యం, పిట్టల కుమార్, తన్నీర్ రవికాంత్, బుధారపు వేణు, గౌడ నంబయ్య, బైరి సతీశ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం..


క్యాలెండర్ బాక్స్‌ను తెరుస్తున్న తిరుపతిరావు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ: నిరుపేద ప్రజలకు ఆర్థిక సాయం అందజేసి చేరువయ్యామనీ టీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు పేర్కొన్నారు. పెద్దపల్లి కార్యాలయంలో శనివారం టీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2018క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ఆయన మాట్లాడారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగినపుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అభాగ్యులకు చేయూత అందించడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ పనిచేస్తున్నదనీ, స్వయం ఉపాధి, కళాకారులకు పరికరాల అందజేత, మహిళలకు కుట్టు మిషన్లు, నిత్యావసర వస్తువులు అందిస్తున్నామన్నారు. ఇక్కడ ఫౌండేషన్ బాధ్యులు కాసర్ల మధుసూదన్‌రెడ్డి, ఆకారి రాజేశం, పిట్ట భాస్కర్, సల్వాజి తిరుమల్‌రావు, అబరావు, అభినవ్‌గౌడ్, కోడ్ర హరీశ్, బొంకూరి మధు, కోల నాగరాజు, కలవేన సతీశ్, బంక గౌతమ్, సంజీవ్, క్రిష్ణారెడ్డి, రవితేజ, సిద్దు, సతీశ్, ప్రశాంత్, హరీశ్, శ్రీకాంత్, సురేశ్, శ్రావణ్, పవన్, వర్మ ఉన్నారు.

విజయవంతం చేయాలి

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ:

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఈనెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించనున్న గణపతి శ్రీ రామచంద్ర స్వామి సహిత శ్రీ షిర్డి సాయినాథ స్వామి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. గణపతి, శ్రీరామ, సాయినాథ, కాలసర్పదోశ, నవగ్రహ, రుద్ర, సుదర్శన, వాస్తు, మృత్యుంజయ తొమ్మిది హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.


బస్టేషన్‌ను పరిశీలిస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్


ఎస్సారెస్పీ డీఈఈతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఈశ్వర్

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- మండల కేంద్రంలో సమస్యలు పరిష్కరిస్తాం
- చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్
- ధర్మారంలో ఆకస్మిక పర్యటన
- పలు అభివృద్ధి పనుల పరిశీలన

ధర్మారం: ధర్మారం మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామనీ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ధర్మారంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇది వరకే రూ. 20 లక్షలు మంజూరు చేయగా, ఏయే పనులు చేపట్టారో తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చారు. కొత్తగా నిర్మించిన సెప్టిక్ ట్యాంక్, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలను పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో చెత్తతో అపరిశుభ్రంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి, మట్టి పోసి చదును చేయించే బాధ్యతను స్థానిక ఎస్‌ఐ కోట బాబురావుకు అప్పగించారు. ఆర్‌ఐ సమ్మయ్యను పిలిపించి బస్టాండ్ సరిహద్దు సమస్యను పరిష్కరించి, తనకు నివేదిక ఇస్తే ప్రహరీ నిర్మాణానికి మరో రూ. 20 లక్షలు కేటాయిస్తానని చెప్పారు. త్వరలోనే రోజంతా ఇక్కడే మకాం వేసి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లి ధర్మారంలోని టీఆర్‌ఎస్ నాయకులతో ప్రత్యేకంగా సమీక్షించారు. సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వైకుంఠ దామానికి స్థలం కేటాయిస్తే అవసరమైన నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. స్థల ఎంపికను త్వరగా పూర్తిచేయాలని ఉపాధి ఏపీఓ రవిని ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు. వైకుంఠదామం నిర్మాణ బాధ్యతలను టీఆర్‌ఎస్ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావుకు అప్పగించారు. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ బాధ్యతలను ఎంపీపీ పాక మల్లేశ్వరి భర్త వెంకటేశానికి అప్పగించారు. నిరుపయోగంగా ఉంటున్న పంచాయతీరాజ్ అతిథి గృహంలో ట్రాన్స్‌కో ఈఆర్‌ఓ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేయిస్తామన్నారు. జూనియర్ కళాశాలకు ప్రధాన రహదారి నుంచి నేరుగా ట్రాన్స్‌కో కార్యాలయం మీదుగా వెళ్లేందుకు స్థలం ఇవ్వాలని ఆ శాఖ ఎస్‌ఈతో చీఫ్‌విప్ ఫోన్‌లో మాట్లాడారు. ధర్మారం సబ్ స్టేషన్‌కు వచ్చి రహదారి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బీసీ వసతి గృహానికి సొంత భవనం, షాదీఖానాకు స్థలం కేటాయింపు, కమ్యూనిటీ భవనాలకు ప్రహారీలకు నిధుల మంజూరు, ఎస్సారెస్పీ డీ-83 కాలువకు అవతలి వైపు నుంచి అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువ నిర్మాణం, ఎర్రగుంటపల్లి శివారులో డీ-83/బీ కాల్వకు అనుబంధంగా శిథిలమై ఉన్న 7 డీపీ, ఊరు కుంట, శీతల చెరువు వరకు ఫీడర్ ఛానళ్ల నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరిస్తాననీ, ఇందుకు ఒకరోజు ఇక్కడే ఉండి పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పూస్కూరు నర్సింగారావు, రైతు సమన్వయ సమితి మండల సభ్యుడు పాక వెంకటేశం, ఎంపీటీసీలు తాళ్లపల్లి లింగయ్య, చొప్పరి చంద్రయ్య కో ఆప్షన్ సభ్యుడు ఎం డీ సలాం, పట్టణ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, నాయకులు పూస్కూరు జితేందర్ రావు, దేవి జనార్ధన్, కాడే సూర్య నారాయణ, ఒడ్నాల శంకరయ్య, దేవి రాజలింగయ్య ఉన్నారు.

'డి-83/బీ'కి నీరందించాలి

రెండో తడిలో భాగంగా ఎస్సారెస్పీ కాల్వ డీ-83/బీ కాల్వకు సక్రమంగా నీరు సరఫరా చేసి ధర్మారం, వెల్గటూరు మండలాలకు నీరందించాలని ఆ శాఖ డీఈఈని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ఆదేశించారు. శనివారం ధర్మారం మండల కేంద్రానికి వచ్చిన ఈశ్వర్‌ను టీఆర్‌ఎస్ నాయకులు కలిసి మాట్లాడారు. మొదటి తడికి ఎస్సారెస్పీ నీరు ధర్మారం మండలానికి అందలేదని చెప్పారు. స్పందించిన ఈశ్వర్ డీఈఈ మధుసూదన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, కాలువ సామర్థ్యానికి తగ్గట్లుగా నీరందించాలన్నారు. అలాగే రెండో తడ నీరు అందే దాకా మల్లాపూర్ డిస్ట్రిబ్యూటరీ వద్ద టీఆర్‌ఎస్ నాయకులు ఉండాలని సూచించారు.

షాదీఖానా, ఈద్గాలకు నిధులు కేటాయించాలి

కలెక్టరేట్: జిల్లా కేంద్రాన్ని ఆనుకుని ఉన్న చందపల్లి ఈద్గా, ఆ సమీపంలోనే షాదీఖానాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం పలువురు ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి తన స్వగృహంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో షాదీఖానా, ఈద్గాల అభివృద్ధిని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదనీ, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే జిల్లా వ్యాప్తంగా ఈద్గాలు, షాదీఖానాల ఏర్పాటు జరుగుతుందన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదీఖానా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాలనీ, అలాగే ఈద్గాకు ప్రహరీ నిర్మాణానికి సైతం నిధులు కేటాయించేలా చూడాలని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారనీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన పగ్గాలు చేపట్టాక అన్ని వర్గాలకు న్యాయం జరుగుతున్నదనీ, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా షాదీఖానాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అలాగే పట్టణాలతో పాటు


ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న మత పెద్దలు

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఈద్గాలకు నిధులు వెచ్చించి ప్రార్థనకు అనుకూలంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలోనే అసంపూర్తిగా ఉన్న షాదీఖానా, ఈద్గా ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంఏ ఖలీల్, ఎండీ అజీముద్దీన్, నవాజ్‌అలీ, సయ్యద్ అజీజ్, సయ్యద్ మస్ర త్, సయ్యద్ సలావుద్దీన్, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు ఉన్నారు.

'విజ్ఞాన యాత్రకు జూలపల్లి విద్యార్థులు'


సుల్తానాబాద్: ఆలయంలో విద్యార్థుల సందడి..

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 9, 10 తరగతుల విద్యార్థులు శనివారం అర్ధరాత్రి విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. ఇందుకు ప్రభుత్వం రూ. 8.400 నిధులు మంజూరు చేసిందని హెచ్‌ఎం సరస్వతి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని చార్మినార్, గోల్కొండ, మక్కామసీద్, బిర్లా మందిర్, జంతు ప్రదర్శన శాల, బేగంపేట విమానాశ్రయం, సాలార్‌జంగ్ మ్యూజియం, సచివాలయం, ట్యాంక్‌బాండ్ తదితర ప్రాంతాలను విద్యార్థులు సందర్శిస్తారని వివరించారు. విద్యార్థినులకు గ్రూపులుగా విభజించి, ఒక్కో ఉపాధ్యాయురాలి చొప్పున నియమించినట్లు పేర్కొన్నారు.

రంగనాయక స్వామి ఆలయానికి..

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లి గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం నీరుకుళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మానేటి రంగనాయక స్వామి ఆలయ సందర్శనకు తరలి వెళ్లారు. ప్రత్యేక పూజలు చేశారు. మానేరు నది సమీపంలో విద్యార్థులకు ఆట, పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నీరుకుల్ల వంతెన నిర్మాణంతోపాటు వంతెన గురించి వివరించారు. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే సమక్క-సారలమ్మ జాతర విషిష్టతలను తెలిపారు. అనంతరం అక్కడే భోజనాలను చేసి సరదాగా గడిపారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ నర్సింగం హాజరైయ్యారు. ఇక్కడ హెచ్‌ఎం తుల్లా సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు కమిత, రజిత, అర్చన, రమ, శ్రీనాథ్‌రెడ్డి, సీఆర్‌పీ కిరణ్ ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమావేశం

ధర్మారం: పత్తిపాక గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్టు కమిటీ (ఎఎల్‌ఎంఎస్‌సీ) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 1 గంట మధ్యలో బాలింతలు, గర్భిణీలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి సంపూర్ణ భోజనం చేయాలన్నారు. గర్భిణీ, బాలింతలు ప్రతినెలా బరువు తూకం చేయించుకోవాలన్నారు. పండ్లు, మొలకెత్తిన విత్తనాలు అదనపు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ముర్రుపాల ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించారు. ఇక్కడ వినోద, వరలక్ష్మి, దేవేంద్ర, పద్మ, ఎంపీటీసీ నోముల పుష్పలత, వార్డు సభ్యులు, కమిటి చైర్ పర్సన్లు, ఆశ కార్యకర్త, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా 'సెపక్ తక్రా'కు ఎంపిక



ఎంపికైన అక్షయ

పెద్దపల్లిరూరల్: మండలంలోని రంగాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి దువ్వాసి అక్షయ మంచిర్యాలలో నిర్వహించనున్న అంతర్‌జిల్లా సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాఘమయి తెలిపారు. అక్షయను పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు శనివారం అభినందించారు. ఇక్కడ ఉపాధ్యాయుల అశోక్ తదితరులున్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ధర్మారం: అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కాంపెల్లి చంద్రశేఖర్‌ను చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ సన్మానించారు. ఇటీవల ఢిల్లీలో జాతీయ దళిత సాహిత్య అకాడమీ సంస్థ మండల కేంద్రానికి చెందిన చంద్ర శేఖర్‌కు అవార్డు అందజేసిన విషయం తెలిసిందే. శనివారం మండల కేంద్రానికి వచ్చిన చీఫ్ విప్ ఈ మేరకు చంద్ర శేఖర్‌ను సన్మానించారు.

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Donations To Legacies To Entrance Fee To Life membership fee To Sports income To Sundries To Sale of old newspapers	15000 50000 10000 5000 3000 17000 5000 500	By Land By Building By Furniture By Sports material By Sports expenditure By General expenses and maintenance By Balance c/d	10000 40000 10000 5000 6000 4000 28000
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses To Sports expenditure To Ground expenses and maintenance To Sports material depreciation 5000X10/100 To Surplus	1000 6000 4000 500 63500	By Subscriptions (15000+5000) By Donations 50% To Legacies 50% To Life membership fee50% To Entrance fee 50% By Sports income By Sundries	20000 25000 5000 1500 2500 17000 5000 500
	76500	By Sale of old newspapers	76500



5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?** This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Entertainment receipts To Sale of old furniture (Book value : 200) To Donations	4000 2080 120 3000	By Salaries By Entertainment expenses By General expenses By Investments By Printing By Furniture By Balance c/d	3000 1600 600 2000 1400 600 600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500) To Entertainment expenses To General expenses To printing To DEP on furniture (600X10/100) To loss of old furniture sold(200-120)	3500 1600 600 1400 60 80	By Subscriptions (4000+1000) By Entertainment receipts By Deficit	5000 2080 160
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పఢావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్





వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్

37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జెఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED HEALTH CARE REAL ESTATE TO-LET BUSINESS OFFER EDUCATION CLASSIFIED

WANTED

★మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Marketing Boys (Degree &Two Wheelar) రిసెప్షనిస్ట్ (Female,Degree & కంప్యూటర్ నాలెడ్జ్) అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్రదించండి: సుభాష్‌నగర్ , కరీంనగర్. NTK-191487

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలోవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్వెస్ట్‌మెంట్) Ph: 9010680555. NT-197081

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920. NT-195244

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675. NT-195426

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG-10622

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822. NT-189831


WANTED

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133. NT-195601

సత్యలక్ష్మి రైస్‌డిపో

★ మావద్ద: HMT, BPT, జైశ్రీరాం, బాస్మతి బియ్యం లభించును. మావద్ద:అన్ని రకాల శుభకార్యములకు సూపర్ ఫైన్ రైస్ లభించును. డోర్ డెలివరీ సౌకర్యం కలదు. మావద్ద:కొత్త బియ్యం సరసమైన రేట్లకే అమ్మబడును. సంప్ర|| చొప్పదండి రోడ్, కరీంనగర్. జి.అశోక్ సెల్: 9133606622,7989258773 NTK- 191265

PLOT FOR SALE



★KNR కొత్తపల్లి నుండి రామడుగు పోవు దారిలో మోతే గ్రామంలో కమర్షియల్ ప్లాటింగ్ చేసి ఉన్న భూమి ప్లాట్‌ల వారిగా గాని/గుంటల వారిగా గాని/ ఏక మొత్తంగా అమ్మబడును. సెల్: 7732013929. NTK-180297

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907. NT-195427

FARM LAND FOR PLOTS

★భువనగిరి 10km దూరంలో, ఫామ్ ల్యాండ్‌లో మామిడి చెట్లు, గంధం చెట్లతో గ|| 1800 మాత్రమే, 24 నె|| EMI సౌకర్యం కలదు. Ph: 9542988848. NT-197205

టెలికాలర్స్ కావలెను

★Idea Office లో జాబ్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Near భద్రకాళి హాస్పిటల్ BeSide హుస్సేన్ చికెన్ సెంటర్, కరీంనగర్. సంప్ర|| సెల్:8074156114 NTK-196158

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్సెంటివ్స్. సం|| 7794003727. NTK-180399

ASTROLOTY



★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863 NT-195332

SERVICES




★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822 NT-189822

WEDDING SERVICES

★SV EVENTS: ఎంగేజ్‌మెంట్, సంగీత్ మెహెంది, మ్యారేజ్, రెసెప్షన్ మొ|| అన్ని ఫంక్షన్స్ Package పద్ధతిలో చేయబడును. మావద్ద: మంగళ స్నానం ,పల్లకి, గుర్రపు బగ్గి, జూమర్ లైటింగ్,జాలనా బ్యాండ్, ఆర్కెస్ట్రా, Spl Couple Entry Themes, candid Photography, LED Walls, DanceFloor, Catering Services. సెల్ : 8106768655, KNR. NTK-196161

REAL ESTATE



★A1 రియల్ ఎస్టేట్: 20 సంవత్సరములు అనుభవం కలిగిన సంస్థ ప్లాట్లు,ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు: సెల్: 9849112007 NTK-191327

★హనుమాన్ నగర్‌లో వినాయక టవర్ దగ్గర ఉత్తరం ఫేస్ గల 30X49 160 చ||గ||ల ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు: సెల్: 9866846050. NTK-191328

HOUSE FOR RENT

★శాతవాహన యూనివర్సిటీ 1st Gate ఎదురుగా ఉన్న ఇండిపెండెంట్ హౌజ్ కిరాయికి ఇవ్వబడును. విద్యానగర్, కరీంనగర్. సంప్ర|| సెల్ : 9701717676 NTK-196160

ఇల్లు అమ్మబడును

★కరీంనగర్ కోతిరాంపూర్ ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర 2అంతస్థుల బిల్డింగ్ (G+1) అమ్మబడును. సంప్ర|| సెల్:7337437679 NTK-191264

ASTROLOGY



★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలను. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp NTK-191326

LOANS



★సులభమైన డాక్యుమెంటేషన్‌తో గృహ రుణాలు, మార్ట్‌గేజ్ లోన్లు తక్కువ సమయంలో ఇప్పించబడును. FIVE STAR HOUSING LOANS, Karimnagar. Y. LINGAREDDY. Cell: 9542574981. NTK-196162

TO-LET



★మాచర్ల గార్డెన్ దగ్గర శ్రీనగర్ కాలనీ లోని H.No.9-4-94/2, ఇంటి యందు 1st Floorలో 2BHK family పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సం.ప్ర|| సెల్: 9848526865 NTK-4259

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986. NT-197203

DISTRIBUTORS WANTED

★Distributors wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call: 040-33462433 NT-51336

DISTANCE EDUCATION

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087. NT-51583

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జల విహార కల సాకారం

■ కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం ■ చారిత్రక ప్రాంతానికి కొత్త శోభ ■ పర్యాటక ప్రాంతంగా ఉమ్మడి జిల్లా ■ దశలవారీగా కోటిలింగాల అభివృద్ధి ■ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ■ ఎన్నో రోజుల కల నెరవేరింది : చీఫ్‌విప్ ఈశ్వర్



బోట్లను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల , చీఫ్‌విప్ ఈశ్వర్

ధర్మపురి, నమస్తే తెలంగాణ: వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల వద్ద గోదావరిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఈటల మాట్లాడుతూ నీటికే నడత నేర్పిన ప్రభుత్వం టీఆర్‌ఎస్ ప్రభుత్వమనీ, 'దున్నని భూమి..వాడని నీరు.. అడవిలో కాసిన వెన్నెలతో సమానం'' అని గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అనీ, నీటి శక్తిని, విలువను గుర్తించిన గొప్ప శోధకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటయ్యాకనే గోదావరి, కృష్ణ నదుల ప్రాముఖ్యం ప్రజలకు తెలిసిందన్నారు. జూన్ కల్లా ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ పొలాలకు నీళ్లిచ్చే అడ్డా కరీంనగర్ జిల్లా అన్నారు. ఎస్సారెస్పీ 1963లో నిర్మిస్తే కోటిలింగాల, ధర్మపురిలోని పంటపొలాలకు ఏనాడూ నీరు రాలేదన్నారు. ఎడారిగా మారిన పంటపొలాలకు ఎల్లంపెల్లి ప్రాజెక్టుతో నీరు చేర్చి జీవం పోశామన్నారు. దేవాలయాలకు, భక్తికి నిలయం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అనీ, ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తామని చెప్పారు. కోటిలింగాల ప్రాంతంలో గెస్ట్ హౌస్, రెస్టారెంట్‌తో పాటు మరిన్ని బోట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కల నెరవేరింది : చీఫ్‌విప్ ఈశ్వర్

కోటిలింగాలలో బోటింగ్ ఎన్నో రోజుల కల అనీ, ఇన్నాళ్లకు నెరవేరిందని ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్ ఆనందం వ్యక్తంచేశారు. శాతావాహనుల తొలి రాజధాని కోటిలింగాల అనీ, శాతవాహనులు 400ఏళ్లు ఏకధాటిగా పాలించినట్లు చరిత్ర చెబుతున్నదనీ, ఈ ప్రాంతంలో ఏమూలన తవ్వినా పురాతన నాణేలు, అనవాళ్లు లభిస్తాయన్నారు. అంతటి గొప్ప క్షేత్ర ఘన కీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో దేవాలయాలకు నేరుగా నిధులిచ్చి అభివృద్ధి చేసిన దాఖలాల్లేవన్నారు. గత పుష్కరాలకు అత్యంత నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తుచేశారు. ఇక్కడ సౌకర్యాలు ఎంతో మెరగు పరిచామనీ, ప్లాట్‌ఫామ్ నిర్మాణం, రక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం శాతకర్ణి, పులోమావి బోట్లను ప్రారంభించుకుంటున్నామనీ, రానున్న రోజుల్లో మరిన్ని బోట్లను పెంచుతామన్నారు. భద్రతకోసం ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశామనీ, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామనీ, సాంకేతిక సిబ్బందిని నియమిస్తామని తెలిపారు.

నేటి నుంచే 'ఆపరేషన్ స్మైల్-4'



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ

ఫెర్టిలైజర్‌సిటీ: కమిషనరేట్ పరిధిలోని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపడుతున్నదని కమిషనరేట్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 6 నుంచి 31 వరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని 5 సబ్ డివిజన్ల నుంచి 5 బృందాలను ఏర్పాటు చేసి, ఒక్కో బృందానికి ఎస్ఐ స్థాయి అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ మేరకు సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం తన కార్యాలయంలో నిర్వహించారు. చిరునవ్వులు చిందించాల్సిన బాల బాలికలు వివిధ రకాల పనుల్లో మగ్గిపోతూ తమ బాల్యాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. హోటళ్లు, ఇటుక బట్టీలలో, వ్యవసాయ పనులలో బాల్యం కరిగిపోతుండగా, మరికొందరు భిక్షాటన చేస్తున్నారన్నారు. బాలకార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. పిల్లల సమాచారం తెలిపేందుకు 9618404384 నంబర్‌కు గానీ, డీడబ్ల్యూఓ రావూఫ్ ఖాన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇక్కడ రావూఫ్‌ఖాన్, డీసీపీఓ ఆనంద్, శాంత, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గంగరాజు గౌడ్, దేవేందర్ పాల్గొన్నారు.

మంథని

ntnews.com ntpdpl.com

ఖానాపూర్‌లో 7 నుంచి 13వరకు వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం

మంథని, నమస్తే తెలంగాణ: ఈ నెల 7నుంచి 13వరకు మంథని మండలం ఖానాపూర్‌లో ట్రాన్స్‌కో టవర్ లైన్ పనులు చేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ విద్యుత్‌కు ప్రతీ రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కే. శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సునీల్ రెడ్డి

మంథని రూరల్: మండలంలోని నాగారం, ఆరెంద, ఖాన్‌సాయిపేట గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను టీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, అనసూయమ్మ ట్రస్టు చైర్మన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగారం గ్రామానికి చెందిన కొండి స్వరూప కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా ఆరెంద మల్లారం గ్రామానికి చెందిన గాడిపళ్లు రాజమల్లు కుటుంబాన్ని సైతం పరామర్శించి రూ. 2వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఖాన్‌సాయిపేటలో మల్లయ్య కుటుంబాన్ని పరామర్శిచారు. ఆయన వెంట మంథని జడ్పీటీసీ మూల సరోజన, ముశ్కే ఈశ్వరమ్మ, సాదుల శ్రీను, సునీలన్న యువసేన సభ్యులు ఉన్నారు.



కొలువు తీరిన బొమ్మలతో లేడీస్ క్లబ్ సభ్యులు

బొమ్మల కొలువు ఉత్సవాలు

రామగిరి : సింగరేణి అధికారుల కుటుంబ సభ్యులు, ఆర్జీ-3 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలోని సీఎస్‌సీఓ క్లబ్‌లో శనివారం బొమ్మల కొలువు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేదికపై రంగు రంగుల ముగ్గులు వేసి పువ్వులతో అలంకరించి వివిధ రకాల బొమ్మలను నిలిపి మహిళలంతా తమ ఆట పాటలతో వేడుకలను చేపట్టారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి వసుధ రాజేందర్‌రెడ్డి, సభ్యులు పద్మజ, ఉమ, శోభావీరారెడ్డి, శకుంతల, సుధారాణి క్లబ్ సభ్యులు ఉన్నారు.



వేదికపై కొలువు దీరిన బొమ్మలు

క్రీడలతో మానసికోల్లాసం

- మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్
- బాడ్మింటన్ విజేతలకు బహుమతుల అందజేత



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్

మంథని రూరల్: క్రీడలతోనే మనిషికి మానసిక ఉల్లాసం కలుగుతుందని మంథని మార్కెట్ కమిటీ చైర్మణ్ ఆకుల కిరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన బాడ్మింటన్ లీగ్ -3పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నారనీ, రానున్న రోజుల్లో సామూహిక వివాహాలను సైతం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు ట్రస్టు ద్వారా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాగా మొదటి బహుమతిగా రూ. 5వేలు, జ్ఞాపిక, రెం డవ బహుమతిగా రూ. 3వేలు జ్ఞాపికను మార్కెట్ కమిటీ చైర్మణ్ కిరణ్ స్పాన్సర్ చేశారు. కొండ శంకర్, గంట ప్రశాంత్, జెట్టి శంకర్, మైదం శ్రీధర్, చెన్నవేన సదానందం, రాజు, రాకేష్, సది, శ్రీకాంత్, మాచిడి కిష్టస్వామి, పలువురు ఉన్నారు.

నాలుగు గ్రామాల్లో రెవెన్యూ సభలు

మంథని రూరల్: మండలంలోని ఉప్పట్ల, నాగారం, గుంజపడుగు, సిరిపురం గ్రామాల్లో రెండో విడత రెవెన్యూ గ్రామ సభలను రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు గ్రామంలో రైతుల వద్ద నుంచి స్వీకరించిన దరఖాస్తులను వెల్లడించారు. అదే విధంగా రైతుల పేర్లల్లో మార్పులు, విరాసత్, మొటేషన్, ఆన్‌లైన్లో పేర్లు నమోదు, సర్వే నెంబర్ల నమోదు ఇతరాత్ర సమస్యలను పరిష్కరించినట్లు తాహసీల్దార్ సుధాకర్ తెలిపారు. రెండోవిడత గ్రామసభ ద్వారా రైతులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాంపెల్లి శ్రీనివాస్, బెల్లంకొండ సుగుణమ్మ, కాసిపేట రాజేశ్వరి, ఆవునూరి శంకరమ్మ, డిప్యూటీ తాహసీల్దార్ శివ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ అమృత్ కుమార్, వీఆర్వోలు రాజమల్లు, సమ్మయ్యతో పాటు పలువురు రైతులు ఉన్నారు.

బావిలో పడి ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి



రాజేశ్వర్‌రెడ్డి మృతదేహం, (ఫైల్)

చొప్పదండి, నమస్తే తెలంగాణ: మండలకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు లోక రాజేశ్వర్‌రెడ్డి(52) ప్రమాదవశాత్తూ వ్యవసాయ బావిలో కాలుజారి పడి మృతిచెందాడు. ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు.. చొప్పదండికి చెందిన లోక రాజేశ్వర్‌రెడ్డి ధర్మారం మండలం దొంగతుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కరీంనగర్‌లో నివాసముంటున్నాడు. శుక్రవారం ఉదయం పాఠశాలకు వెల్లే ముందు చొప్పదండిలో తనకున్న వ్యవసాయ భూమిలో సాగు చేసిన పంటను పరిశీలించి వెళ్తానని ఇంటిల్లో చెప్పి వెళ్లాడు. కాగా సాయంత్రమైనా రాజేశ్వర్‌రెడ్డి ఇంటికి రాకపోవడంతో భార్య సునంద ఫోన్ చేయగా ఫలితం లేకపోయింది. దీంతో తోటి ఉపాధ్యాయులకు ఫోన్ చేస్తే శుక్రవారం పాఠశాలకు రాలేదని చెప్పడంతో ఆమె ఆందోళనతో బంధువులకు సమాచారమిచ్చింది. శుక్రవారం రాత్రి బంధువులు పొలం వద్దకు వెల్లి గాలించగా ఆచూకి దొరకలేదు. శనివారం ఉదయం వ్యవసాయ బావిలో చూడగా రాజేశ్వర్‌రెడ్డి మృతదేహం కనిపించింది. బావిలో కరంటు మోటార్ నీటిలో మునిగిందనే అనుమానంతో బావిలోకి చూస్తుండగా ప్రమాదవశాత్తూ జారిపడి, ఈత రాక పోవడంతో మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య సునంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

పాఠశాలల బంద్

ధర్మారం: దొంగతుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోక రాజేశ్వర్‌రెడ్డి మృతికి సంతాపంగా శనివారం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను బంద్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల సహ ఉపాధ్యాయులు సుమిత్, స్వప్నతో పాటు విద్యార్థులు మౌనం పాటించారు. కాగా, హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి మృతికి మండల ఉపాధ్యాయ సంఘాల నేతలు చల్వాజి నాగేశ్వర్‌రావు, గుర్రం శ్రీధర్‌రెడ్డి, నూతి మల్ల న్న, యాళ్ల రాజేందర్‌రెడ్డి, జాడి శ్రీనివాస్, అత్తె రాజారాం, దుంపేటి రాజేశం, గుర్రాల గంగారెడ్డి, దశరథరెడ్డి, వెంకట రమణారెడ్డి, చంద్ర శేఖర్ విజయేందర్‌రెడ్డి, లక్ష్మీపతి, శ్రీధర్‌తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

సెపక్ తక్రా పోటీలకు 'కృష్ణవేణి' విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రామగిరి : మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో శనివారం నుంచి ప్రారంభమైన నాలుగవ సీనియర్ అంతర్‌జిల్లా సెపక్ తక్రా పోటీలకు రామగిరి మండలం కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెపక్ తక్రా అసోషియేషన్ జనరల్ సెక్రెటరీ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇందులో ప్రత్యూష, స్వర్ణత నుజ, సీహెచ్. రిషిత, బీ విశ్వతేజ, నికిత, ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముత్తె చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

అంగన్‌వాడీ చిన్నారులకు పలకల పంపిణీ



పలకలు పంపిణీ చేస్తున్న ఆకాంక్ష

కమాన్‌పూర్ : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం - 2లో 15 మంది చిన్నారులకు శనివారం గుంజపడుగు శ్రీలత-వెంకటేశ్ తమ కూతురు ఆకాంక్ష చేతుల మీదుగా పలకలు అందజేశారు. ఆకాంక్ష ఇదే అంగన్‌వాడీ కేంద్రంలో చదువి, ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతుందన్నారు. తన చిన్ననాటి గుర్తింపుగా ఈ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

ప్రమాదవశాత్తూ పత్తి దగ్ధం

మంథని రూరల్: మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో ఇసంపల్లి పాపయ్యకు చెందిన పత్తి శుక్రవారం అర్ధరాత్రి తరువాత ప్రమాదశాత్తూ కాలిపోయింది. ఈ ఘటనలో పాపయ్యకు సైతం మంటలు అంటుకున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా మంటలు రావడంతో చుట్టుపక్కల వారి సాయంతో పత్తికి అంటుకున్న మంటలు ఆర్పేశారు. కాఆ పత్తిని బయట వేసి తడిపారు. ఈ క్రమంలో మంచం పై నిద్రిస్తున్న పాపయ్య కాళ్లు, చేతులకు మంటలు అంటుకోవడంతో గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని మంథని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేపిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఐదు క్వింటాళ్ల పత్తి కాలిపోయిందని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం సాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



మాట్లాడుతున్న ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్ : సేంద్రియ ఎరువుల ద్వారానే రైతులు అధికదిగుబడి సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వ్యవసాయ శాస్త్రవేత్త నరేష్ రైతులకు సూచించారు. మండలంలోని పెగడపల్లిలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నరేష్ మాట్లాడుతూ.. పరంపరాగ్ కృషి వికాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికదిగుబడిని సాధించే రసాయనిక ఎరువులు, పురుగుమందులు, తెగుళ్లమందులు, మోతాదుకు మించి వాడడంవల్ల, నేల ఆరోగ్యం, పంటల ఆరోగ్యం మనిషి ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. అదే విధంగా రైతులు ఎక్కువ పురుగుమందులు వాడడంవల్ల రోగాల బారిన పడి, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయంపై శిక్షణకు ఎంపిక చేసిన రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, వర్మి కంపోస్ట్, వానపాములు, పచ్చిరొట్ట ఎరువులు, పంటల మార్పిడి, అంతర పంటల సాగు, పంటలో భూమిని కలియదున్నడం తదితర అంశాలపై వివరించారు. జీవ శిలీంద్ర నాశనులు, భూ ఆరోగ్యపత్రాలు, వానపాముల ఎరువులు తయారు చేసుకోవడానికి వర్మీబెడ్స్ రైతులకు అందజేశారు. ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్యలు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు పాటించి ఎక్కువ దిగుబడిని సాధించడానికి ఆరోగ్యరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏడీఏ జాకీర్‌అలీ, ఏఓ తూముల కమలాకర్, ఏఈఓలు ఎర్ర రాజు, సంధ్య, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్, సర్పంచ్ గొడుగు లక్ష్మి, ఎంపీటీసీ చలిగంటి లలిత, ఉప సర్పంచ్ జంగ తిరుపతిరెడ్డి, నాయకులు అరె ల్లి రమేశ్, జంగ శ్రీనివాస్‌రెడ్డి , గొడుగు రాజకొముర య్య, చలిగంటి లలిత ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 7, జనవరి 2018- పెద్దపల్లి ntnews.com ntpdpl.com




సండే స్పెషల్

లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం









తెలుగిళ్లలో ముగ్గుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. కోడికూతలతో నిద్రలేచి, వాకిలూడ్చి, కల్లాపి చల్లి వాకిట్లో రంగవల్లులు వేయడం అనాదిగా వస్తున్నది. ముగ్గుకు పల్లే పట్నం అనే తేడా లేదు. పేదా ధనికా బేధం అంతకన్నా లేదు. మగువల మునివేళ్ల నుంచి జాలువారి అవనిపై హరివిల్లు ఆవిష్కృతమవుతుంది. ఆ ఇంటికి కొత్త అందం తెస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇల్లూ ఓ ముగ్గుల పూదోటను తలపిస్తుంది. నిజం చెప్పాలంటే.. నాటికి నేటికి ముగ్గు ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒకప్పుడు సుద్దతో మాత్రమే వేసుకునే ముగ్గు ఇపుడు రకరకాల రంగులతో శోభిల్లుతున్నది.

దేశమంతటా సంప్రదాయం..

మన ప్రాచీన కళ అయిన ముగ్గు హిందూ ఆచార వ్యవహారాల్లో మమేకమై పోయింది. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. ఒక్కో చోట ఒక్కో రకంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గోడలను ఎర్రమట్టితో అలికి వాటి మీద చక్కటి పువ్వులు, ఆకుల ఆకారంలో ముగ్గులు పెడతారు. కొన్ని ఆటవిక తెగల వారైతే రకరకాల ఆకులను ఎండగట్టి తయారు చేసిన పొడులను రాయి ముగ్గులో కలిపి పరిసరాల్లో ముగ్గులు పెట్టుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల విష కీటకాలు, పాములు, తేళ్ల వంటివి ఆ పరిసరాల్లోకి రావని వారు నమ్ముతారు. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గును చావోక అని పిలుస్తారు. ముగ్గులతో అలంకరించిన ఇంటిని అదృష్టం వరిస్తుందనీ, ముగ్గులు వేసినవారికి శుభాలు కలుగుతాయని వీరు విశ్వసిస్తారు. వీరు బియ్యపు పిండితో లేదా తెలుపు రంగు దుమ్ముపొడితో తమ ఇళ్లల్లో ముగ్గులు వేస్తారు. ఇక మహారాష్ట్రలో ఇండ్ల ద్వారాల మీద ముగ్గులతో అలంకరిస్తారు. కేరళలో ఓనం పండుగ సమయంలో పది రోజుల పాటు ఇండ్లలో తప్పని సరిగా రంగవల్లులు వేస్తారు. బియ్యం పిండి, సుద్ద ముక్కలతో ఇంటి అరుగుల మీద కూడా వేసుకుంటారు. ముగ్గులు వేసేటప్పుడు అందులో శంఖపు ఆకారం, చక్రం ఆకారం ఉండేలా చూస్తారు. రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ముగ్గును ఒక కళగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, కర్నాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తారు.

ఇదీ చరిత్ర..

హిందూ సంప్రదాయంలో ముగ్గులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు రంగవల్లులు వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్నది. ఆర్యభట్ట ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేసి వాటిని ముగ్గుల రూపంలో నేల మీద చిత్రీకరించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తున్నది. తర్వాత వచ్చిన మరి కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా ఇదే పద్ధతిలో ఆనాటి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారట! హరప్పా, మొహంజోదారో, సింధు నాగరికత కాలంలో ముగ్గులు ఉన్నట్లు, ఈ కాలంలో జీవించిన వాళ్లు గుహల్లో ఉన్న రంగురాళ్లను సున్నం పిండి రూపంలో కొట్టి, పనిముట్లు, పాత్రలు, ఆయుధాలు తయారు చేసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మిగిలిన రాళ్లపిండితో తాము నివసించే గుహల్లో గోడలపై చిత్రాలను, జంతువుల బొమ్మలను గీశారనీ, నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు రంగులతో చిత్రించిన చిత్రాలు చారిత్రక ఆధారాలుగా లభించాయని పేర్కొంటున్నారు. యజ్ఞయాగాదుల్లో ముగ్గులకు ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. పూర్వం పురోహితులు రంగవల్లి వ్రతం నిర్వహించే వారట! ముగ్గులో తాంత్రిక శక్తి దాగి ఉందని కొందరంటే, ముగ్గుల అల్లికలో రహస్య భాష కూడా ఉందని మరి కొందరు భావిస్తుంటారు. గృహ, ఆలయ వాస్తు, ఖగోళ రహస్యాలు కూడా అందులో దాగి ఉన్నట్లు ముగ్గును లోతుగా అధ్యయనం చేసిన ఇంకొందరు వాదిస్తుంటారు.

శుభాలకు సూచిక..

ఇపుడంటే అన్నీ గ్యాస్ పొయ్యిలే వాడుకలోకి వచ్చాయిగానీ, మట్టి పొయ్యిల కాలంలో వాటిని అలికి ముగ్గు పెట్టనిదే వంట చేసేవారు కాదు. మట్టిపొయ్యిలపై వంట చేసుకునే వారు ఇప్పటికీ ఇంతే. వాకిళ్లు ఊడ్చి, అలుకు చల్లిందంటే అక్కడ ముగ్గు వేయాల్సిందే. ఇపుడు వాకిళ్లన్నీ గ్రానైట్ రాళ్లతో నిండినా నీళ్లు చల్లి ముగ్గులు వేసే ఆనవాయితీ మాత్రం మహిళలు మరువలేదు. అది పల్లె అయినా, పట్టణమైనా ప్రతి హిందూ ఇంటి లోగిళ్లలో పొద్దు పొడుపునకు ముందే ముగ్గులు వేస్తారు. ఇంటి ఎదుట ముగ్గు వేయడం అంటే తమ ఇంటికి దేవతలను ఆహ్వానించడమని విశ్వసిస్తారు. ముగ్గుల వెనక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్యాలు, అర్థాలు, పరమార్థాలు, నమ్మకాలు, మూఢనమ్మకాలు కనిపిస్తాయి. దృష్టి దోషం తొలగడానికి, భూత ప్రేతాత్మలు ఇంటివైపు రాకుండా ఉండడానికి కూడా రకరకాల ముగ్గులను ఇంటి ఆవరణలో చెరిగి పోకుండా వేసుకునే వారు ఉన్నారు. ఇంట్లో ఏదైనా అశుభం జరిగినపుడు తప్పితే ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. ఇంకా సందర్భాలను బట్టి లతలు, పువ్వులు, తీగలు, ఓం, స్వస్తిక్, పీట, రథం, ఇలా రకరకాల ముగ్గులు వేసుకోవడం మన భారతీయులు తమ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. దేవాలయాల్లో కొలువైన దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు కూడా రకరకాల ముగ్గులు వేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు సంబంధించిన వారంతా దేవుని పట్నాలు వేసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఈ సందర్భంలో పసుపు, కుంకుమ కలిపిన బియ్యంతో వేసే ముగ్గులు చూడముచ్చటగా ఉంటాయి. శ్రీ మహాలక్ష్మికి ప్రతి రూపంగా భావించే శ్రీచక్రం కూడా ముగ్గే! పెండ్లిలో బియ్యంతోపోసే పోలు కూడా ఒక ముగ్గే! కొత్త ఇల్లు కట్టుకోవాలన్నా వాస్తు శాస్త్రం ప్రకారం ముగ్గు పోసుకునే ప్రారంభిస్తారు. గృహ ప్రవేశంలో ఖగోళ శాస్త్రానికి అనుగుణంగా కడపలకు పసుపు, కుంకుమతో బొట్లు పెట్టుకుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగ్గు అనేది హిందూ సంస్కృతిలో భాగమై ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నది.







సంక్రాంతి స్పెషల్..

ముగ్గు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి కొనసాగుతున్నా, తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే దాని ప్రత్యేకతే వేరు. కార్తీక మాసం నుంచి సంక్రాంతి వరకు అతివలు తమ లోగిళ్లను రకరకాల ముగ్గులతో నింపేస్తుంటారు. సంక్రాంతి నెల ప్రారంభమైన తర్వాత సాధారణ రోజుల కంటే ముగ్గులు వేయడంలో ప్రత్యేకత చూపుతారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ముగ్గులు వేసేందుకు ఆరాటపడుతుంటారు. సంక్రాంతి జరిగే మూడు రోజులైతే తెలుగు లోగిళ్లలో హరివిల్లుల్లాంటి ఆకర్షణీయమైన ముగ్గులను ఆవిష్కరిస్తారు. కోడికూయక ముందే లేచి, వాకిళ్లు ఊడ్చి, కల్లాపి చల్లి, వాకిళ్లను సప్తవర్ణాలతో ముంచేస్తారు. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఇష్టంతో ముగ్గులు వేస్తారు. పూర్తయ్యాక వాటిని చూసి, ఇతరులకు చూపి మురిసి పోతారు. సంక్రాంతి ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మలను పసుపు, కుంకుమతో అలంకరించి నవ ధాన్యాలను ముగ్గు మధ్యన ఉంచుతారు. ఇది ఒక్క మన తెలుగు సంప్రదాయంలో మాత్రమే కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాల్లో మాత్రమే ఈ సందడి నెలకొంటుంది.

కొత్త కళ ..

ఒకప్పుడైతే ప్రతి పల్లెలో ఎన్నో పూల చెట్లు కనిపించేవి. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గోరింట, గన్నేరు, పోకబంతి, చామంతి, బంతి, రుద్రాక్ష, మల్లే, మందారం, నంది వర్ధనం లాంటి రకరకాల మొక్కలుండేవి. వీటి మధ్య ఉండే వాకిలి ప్రతి రోజూ ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు పెడితే ఆ లోగిల్లో అందమే వేరుగా ఉండేది. అంతలా ఆ ఇంటికి కళ వచ్చేది. అందుకే ఒకప్పుడు పల్లెల్లో కనిపించే ఇంటి మట్టిగోడలపై ఎర్రమట్టి అలికి, సున్నంతో ముచ్చటైన ముగ్గులు వేసుకోవడం కనిపించేంది. ఇంటి ముందర ఉండే అరుగులకు జాజుపూసి తెల్లటి సున్నంతో ముగ్గు పెడితే కొన్ని ఏండ్ల వరకు ఉండేవి.

మోడ్రన్ మస్తు మస్తు..

అనేక సంప్రదాయాలు, సంస్కృతులు కనుమరుగవుతున్నా, ముగ్గుకు మాత్రం ప్రాధాన్యత తగ్గడంలేదు. ఈ ముగ్గు శాస్త్రం దినదినం మగువల చేతుల్లో మరింత మెరుగుపడుతూనే ఉన్నది. ఒకప్పుడు నక్షత్రాలు పోలినట్లు సుద్దపిండితో పురుడు పోసుకున్న ముగ్గు, ఇపుడు కొత్త పుంతలు తొక్కుతున్నది. ఒకదానికి మించి మరొకటి, వేటికవే గొప్పగా కనిపిస్తున్నాయి. చుక్కల ముగ్గులు, రకరకాల డిజైన్ల రూపంలో ఆకట్టుకుంటున్నాయి. ఒక్కో ముగ్గు, ఒక్కో రకమైన కాన్సెప్ట్‌తో ఆవిష్కృతమై ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నేటి యువతుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. సంప్రదాయ ముగ్గులను కొనసాగిస్తూనే కొత్త రకం ముగ్గులను సృష్టిస్తున్నారు నేటి తరం మగువలు. దేవుళ్లు, స్వాతంత్ర్యోద్యమకారుల రూపాలను, సంస్కృతీ సంప్రదాయాలను ముగ్ధ మనోహరమైన ముగ్గుల్లో ప్రతిబింబిస్తున్నారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ సంస్థలు రకరకాల ముగ్గులు, డిజైన్లను డెవలప్ చేసి, ప్రత్యేక సైట్లలో అందుబాటులో ఉంచుతున్నాయి. సంప్రదాయ ముగ్గును ప్రోత్సహించేందుకు పోటీలు కూడా నిర్వహిస్తున్నాయి. విజేతలకు మంచి బహుమతులు అందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని, కళను పరిరక్షిస్తున్నాయి. వీటిస్ఫూర్తితో నేటి ఆధునిక మహిళలు వారి అభిరుచులు, ఆలోచనలకనుగుణంగా కొత్త కొత్త రంగవల్లులకు రూపం పోస్తున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకున్న ఇష్టాన్ని చాటుతున్నారు.

చెరగని హరివిల్లు..

పాతికేళ్లలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగింది. అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చింది. జనారణ్యంలో ఇరుకిరుకుగా బతకాల్సి వస్తున్నది. నాడు ఎవరింటి ముందు చూసినా విశాలంగా వాకిలి కనిపించినా, నేడు బైక్ పార్కింగ్‌కే చోటు కష్టమవుతున్నది. అద్దెకుండే వారికైతే అదీ గగనమే అవుతున్నది. నగరాల్లోనే కాదు, పల్లెటూళ్లలోనూ ఇదే పరిస్థితి. ముగ్గులకు జానెడు స్థలం కూడా దొరకడం లేదు. అయినా ముగ్గు చెదరడం లేదు. ఇంటి ముందు ఉండే గచ్చుపై పశువుల పేడతో కల్లాపి చల్లేందుకు కుదరకపోయినా, నీళ్లతో శుభ్రం చేసి, చాక్‌పీస్‌లతో ముగ్గులు వేస్తున్నారు. కొందరైతే చెరిగిపోని విధంగా రంగులతో రంగవల్లులు వేయిస్తున్నారు. ఇంటిలోపల ముగ్గురాళ్లతోగానీ, సుద్దరాళ్లతో గానీ వేస్తున్నారు. కొందరైతే కొంతకాలం పాటు ఉండేలా పెయింట్‌తో ముగ్గుల డిజైన్లు వేయిస్తున్నారు. కానీ, ఆ ముగ్గు సంస్కృతిని మాత్రం మరిచిపోవడం లేదు.

అనేక ప్రయోజనాలు..

ముగ్గు వల్ల అనేక ప్రయోజనాలుంటాయని మన పెద్దలు చెబుతుంటారు. హేమంత రుతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉండడం వల్ల వాతావరణం చల్లగా ఉండి క్రిమికీటకాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుంది. ఇంటి ముంగిళ్లలో ఆవు పేడతో అలుకుచల్లి, సుద్ద లేదా తెల్లపిండితో ముగ్గులు వేయడం వల్ల, ఒక రసాయనిక ప్రక్రియ జరిగి ఆరోగ్యానికి మేలు చేసే ఒకరకమైన వాయువు వెలువడుతుంది. దీని ద్వారా క్రిమికీటకాలు దరిచేరవు. ఇంకా ముగ్గులు వేయడం వెనుక శాస్త్రీయ, ఆరోగ్య, ఆధ్యాత్మిక రహస్యాలు కనిపిస్తాయి.

ఆరోగ్య 'యోగ'ం..

మహిళలు వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న, చూసిన ముగ్గును గుర్తుకు తెచ్చుకుని వేయడం వలన ధారణ శక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల ఇరుగు పొరుగుతో స్నేహం బలపడుతుంది. ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో శ్వాసను నియంత్రిస్తూ, వివిధ భంగిమల్లో కూర్చుని ముగ్గులు వేయడం యోగా సాధనే అని యోగా గురువులు చెబుతున్నారు. త్రికోణాసనం, పాదహస్తాసనం, మూలాసనం, పాశాసనం లాంటి భంగిమల్లో కూర్చొని రంగవల్లులు వేయడం ద్వారా యోగా చేసినట్లేనని పేర్కొంటున్నారు.

మనస్తత్వాలు..

వేసే ముగ్గులను బట్టి మహిళల మనస్తత్వాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు! ముగ్గు గీతలు సన్నగా ఉంటే వారు పొదుపరులనీ, అందానికి ప్రాధాన్యత ఇస్తారనీ, గీతలు దొడ్డుగా ఉంటే వారు నిష్కల్మశ మనస్తత్వం ఉంటుందని అంటున్నారు. లతలు, తీగలు, పూలు, జంతువుల ముగ్గులు వేసే వారు స్నేహ శీలురనీ, ప్రకృతి ప్రేమికులనీ, హాస్య చతురులని చెబుతారు. సూర్యుడు, చంద్రుడు, తామరపూలు తదితర ముగ్గులు వేసే వారు సంప్రదాయాన్ని ఇష్టపడుతారని అంటున్నారు.

ముగ్గు.. ఆడపడుచుల మునివేళ్లలోంచి జాలువారుతుంది! వాకిళ్లలో వర్ణరంజితమవుతుంది! తెలుగింట రంగుల పూదోటను తలపిస్తుంది! ముఖ్యంగా సంకాంత్రి పండుగకు సరికొత్త శోభను తెస్తుంది! అందుకే ఈ ముగ్గు నేటికీ ముచ్చట గొలుపుతున్నది! నేడు ఆధునికతతో జత కలిసి కొత్త పుంతలు తొక్కుతున్నది! ఒక్క వాకిళ్లకే పరిమితం కాకుండా మరెన్నో వస్తువులకు డిజైన్లుగా మారి ఆకర్షిస్తున్నది!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ





ముగ్గులతో వ్యాయామం..



ముగ్గులు వేయడం వల్ల ఇంటికి శోభ రావడమే కాకుండా మహిళలకు, యువతులకు మంచి వ్యాయామం అవుతుంది. చేతులను అటూ, ఇటూ కదుపుతూ వేస్తుండడం వల్ల శారీరక శ్రమ అవుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

- రేణుక, కరీంనగర్

ఇళ్లంతా అందమే..



ప్రతి రోజూ ముగ్గులు వేస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనబడుతుంది. ఇక సంక్రాతి పండుగ రోజుల్లో ప్రతి రోజూ తీరొక్క రంగులతో ముగ్గులు వేసి వాకిళ్లను నింపేస్తాం. ముగ్గులతోనే పండుగ వాతావరణం కనబడుతుంది.

- శ్రీలత, కరీంనగర్

మహిళలకు ప్రత్యేకం..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగే. పండుగ రోజుతో పాటు మరో రెండు రోజులు ఇంటి పరిసరాలంతా ముగ్గులతో నింపివేస్తాం. మిగతా పండుగల కంటే సంక్రాంతి మహిళలకు ప్రత్యేకం. విద్యార్థులు, యువతులు ఈ పండుగ కోసం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు.

-ప్రతిభ, కరీంనగర్

వారం ముందు నుంచే..



సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుందంటే ముగ్గులపై ఆసక్తి పెరుగుతుంది. పేపర్లో వచ్చే ముగ్గులతో పాటు ముగ్గుల పుస్తకాల నుంచి సేకరిస్తాం. వాకిలికి సరిపడే ముగ్గులను ఎంచుకొని వేస్తాం. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను ఎక్కువగా వేస్తుంటాం.

- స్వర్ణ, కరీంనగర్

సంక్రాంతి గుర్తు చేస్తుంది..



ముగ్గులతో మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు చెప్పచ్చు. ఇప్పటి తరం మహిళలు ప్రతిరోజూ ముగ్గులు వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. అమ్మమ్మలు, తాతయ్యలు పండుగల విశిష్టతపై నేటి తరం వారికి అవగాహన కల్పించాలి. సంవత్సరంలో మూడు రోజులైనా మన సంప్రదాయాలను సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుంది.

- భూలక్ష్మి, కరీంనగర్

పండుగల విశిష్టత చెప్పాలి..



పండుగల విశిష్టతను నేటితరం వారికి అవగాహన కల్పించాలి. భారతదేశం అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. పండుగల సందర్భంలోనైనా యువతరానికి వాటి ప్రాముఖ్యత వివరించాలి.

- మంజుల,కరీంనగర్




సండే స్పెషల్

లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్ల లోంచి జాలువారే ముత్యాల ముగ్గులు









- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం

తెలుగిళ్లలో ముగ్గుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. కోడికూతలతో నిద్రలేచి, వాకిలూడ్చి, కల్లాపి చల్లి వాకిట్లో రంగవల్లులు వేయడం అనాదిగా వస్తున్నది. ముగ్గుకు పల్లే పట్నం అనే తేడా లేదు. పేదా ధనికా బేధం అంతకన్నా లేదు. మగువల మునివేళ్ల నుంచి జాలువారి అవనిపై హరివిల్లు ఆవిష్కృతమవుతుంది. ఆ ఇంటికి కొత్త అందం తెస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇల్లూ ఓ ముగ్గుల పూదోటను తలపిస్తుంది. నిజం చెప్పాలంటే.. నాటికి నేటికి ముగ్గు ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒకప్పుడు సుద్దతో మాత్రమే వేసుకునే ముగ్గు ఇపుడు రకరకాల రంగులతో శోభిల్లుతున్నది.

దేశమంతటా సంప్రదాయం..

మన ప్రాచీన కళ అయిన ముగ్గు హిందూ ఆచార వ్యవహారాల్లో మమేకమై పోయింది. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. ఒక్కో చోట ఒక్కో రకంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గోడలను ఎర్రమట్టితో అలికి వాటి మీద చక్కటి పువ్వులు, ఆకుల ఆకారంలో ముగ్గులు పెడతారు. కొన్ని ఆటవిక తెగల వారైతే రకరకాల ఆకులను ఎండగట్టి తయారు చేసిన పొడులను రాయి ముగ్గులో కలిపి పరిసరాల్లో ముగ్గులు పెట్టుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల విష కీటకాలు, పాములు, తేళ్ల వంటివి ఆ పరిసరాల్లోకి రావని వారు నమ్ముతారు. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గును చావోక అని పిలుస్తారు. ముగ్గులతో అలంకరించిన ఇంటిని అదృష్టం వరిస్తుందనీ, ముగ్గులు వేసినవారికి శుభాలు కలుగుతాయని వీరు విశ్వసిస్తారు. వీరు బియ్యపు పిండితో లేదా తెలుపు రంగు దుమ్ముపొడితో తమ ఇళ్లల్లో ముగ్గులు వేస్తారు. ఇక మహారాష్ట్రలో ఇండ్ల ద్వారాల మీద ముగ్గులతో అలంకరిస్తారు. కేరళలో ఓనం పండుగ సమయంలో పది రోజుల పాటు ఇండ్లలో తప్పని సరిగా రంగవల్లులు వేస్తారు. బియ్యం పిండి, సుద్ద ముక్కలతో ఇంటి అరుగుల మీద కూడా వేసుకుంటారు. ముగ్గులు వేసేటప్పుడు అందులో శంఖపు ఆకారం, చక్రం ఆకారం ఉండేలా చూస్తారు. రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ర్టాల్లో కూడా ముగ్గును ఒక కళగా భావిస్తారు. మన తెలుగు రాష్ర్టాలతోపాటు తమిళనాడు, కేరళ, కర్నాటక వంటి దక్షిణాది రాష్ర్టాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తారు.

ఇదీ చరిత్ర..

హిందూ సంప్రదాయంలో ముగ్గులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు రంగవల్లులు వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్నది. ఆర్యభట్ట ఖగోళ శాస్ర్తాన్ని అధ్యయనం చేసి వాటిని ముగ్గుల రూపంలో నేల మీద చిత్రీకరించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తున్నది. తర్వాత వచ్చిన మరి కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా ఇదే పద్ధతిలో ఆనాటి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారట! హరప్పా, మొహంజోదారో, సింధు నాగరికత కాలంలో ముగ్గులు ఉన్నట్లు, ఈ కాలంలో జీవించిన వాళ్లు గుహల్లో ఉన్న రంగురాళ్లను సున్నం పిండి రూపంలో కొట్టి, పనిముట్లు, పాత్రలు, ఆయుధాలు తయారు చేసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మిగిలిన రాళ్లపిండితో తాము నివసించే గుహల్లో గోడలపై చిత్రాలను, జంతువుల బొమ్మలను గీశారనీ, నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు రంగులతో చిత్రించిన చిత్రాలు చారిత్రక ఆధారాలుగా లభించాయని పేర్కొంటున్నారు. యజ్ఞయాగాదుల్లో ముగ్గులకు ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. పూర్వం పురోహితులు రంగవల్లి వ్రతం నిర్వహించే వారట! ముగ్గులో తాంత్రిక శక్తి దాగి ఉందని కొందరంటే, ముగ్గుల అల్లికలో రహస్య భాష కూడా ఉందని మరి కొందరు భావిస్తుంటారు. గృహ, ఆలయ వాస్తు, ఖగోళ రహస్యాలు కూడా అందులో దాగి ఉన్నట్లు ముగ్గును లోతుగా అధ్యయనం చేసిన ఇంకొందరు వాదిస్తుంటారు.

శుభాలకు సూచిక..

ఇపుడంటే అన్నీ గ్యాస్ పొయ్యిలే వాడుకలోకి వచ్చాయిగానీ, మట్టి పొయ్యిల కాలంలో వాటిని అలికి ముగ్గు పెట్టనిదే వంట చేసేవారు కాదు. మట్టిపొయ్యిలపై వంట చేసుకునే వారు ఇప్పటికీ ఇంతే. వాకిళ్లు ఊడ్చి, అలుకు చల్లిందంటే అక్కడ ముగ్గు వేయాల్సిందే. ఇపుడు వాకిళ్లన్నీ గ్రానైట్ రాళ్లతో నిండినా నీళ్లు చల్లి ముగ్గులు వేసే ఆనవాయితీ మాత్రం మహిళలు మరువలేదు. అది పల్లె అయినా, పట్టణమైనా ప్రతి హిందూ ఇంటి లోగిళ్లలో పొద్దు పొడుపునకు ముందే ముగ్గులు వేస్తారు. ఇంటి ఎదుట ముగ్గు వేయడం అంటే తమ ఇంటికి దేవతలను ఆహ్వానించడమని విశ్వసిస్తారు. ముగ్గుల వెనక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్యాలు, అర్థాలు, పరమార్థాలు, నమ్మకాలు, మూఢనమ్మకాలు కనిపిస్తాయి. దృష్టి దోషం తొలగడానికి, భూత ప్రేతాత్మలు ఇంటివైపు రాకుండా ఉండడానికి కూడా రకరకాల ముగ్గులను ఇంటి ఆవరణలో చెరిగి పోకుండా వేసుకునే వారు ఉన్నారు. ఇంట్లో ఏదైనా అశుభం జరిగినపుడు తప్పితే ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. ఇంకా సందర్భాలను బట్టి లతలు, పువ్వులు, తీగలు, ఓం, స్వస్తిక్, పీట, రథం, ఇలా రకరకాల ముగ్గులు వేసుకోవడం మన భారతీయులు తమ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. దేవాలయాల్లో కొలువైన దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు కూడా రకరకాల ముగ్గులు వేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు సంబంధించిన వారంతా దేవుని పట్నాలు వేసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఈ సందర్భంలో పసుపు, కుంకుమ కలిపిన బియ్యంతో వేసే ముగ్గులు చూడముచ్చటగా ఉంటాయి. శ్రీ మహాలక్ష్మికి ప్రతి రూపంగా భావించే శ్రీచక్రం కూడా ముగ్గే! పెండ్లిలో బియ్యంతోపోసే పోలు కూడా ఒక ముగ్గే! కొత్త ఇల్లు కట్టుకోవాలన్నా వాస్తు శాస్త్రం ప్రకారం ముగ్గు పోసుకునే ప్రారంభిస్తారు. గృహ ప్రవేశంలో ఖగోళ శాస్ర్తానికి అనుగుణంగా కడపలకు పసుపు, కుంకుమతో బొట్లు పెట్టుకుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగ్గు అనేది హిందూ సంస్కృతిలో భాగమై ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నది.







సంక్రాంతి స్పెషల్..

ముగ్గు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి కొనసాగుతున్నా, తెలుగురాష్ర్టాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే దాని ప్రత్యేకతే వేరు. కార్తీక మాసం నుంచి సంక్రాంతి వరకు అతివలు తమ లోగిళ్లను రకరకాల ముగ్గులతో నింపేస్తుంటారు. సంక్రాంతి నెల ప్రారంభమైన తర్వాత సాధారణ రోజుల కంటే ముగ్గులు వేయడంలో ప్రత్యేకత చూపుతారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ముగ్గులు వేసేందుకు ఆరాటపడుతుంటారు. సంక్రాంతి జరిగే మూడు రోజులైతే తెలుగు లోగిళ్లలో హరివిల్లుల్లాంటి ఆకర్షణీయమైన ముగ్గులను ఆవిష్కరిస్తారు. కోడికూయకముందే లేచి, వాకిళ్లు ఊడ్చి, కల్లాపి చల్లి, వాకిళ్లను సప్తవర్ణాలతో ముంచేస్తారు. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఇష్టంతో ముగ్గులు వేస్తారు. పూర్తయ్యాక వాటిని చూసి, ఇతరులకు చూపి మురిసి పోతారు. సంక్రాంతి ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మలను పసుపు, కుంకుమతో అలంకరించి నవ ధాన్యాలను ముగ్గు మధ్యన ఉంచుతారు. ఇది ఒక్క మన తెలుగు సంప్రదాయంలో మాత్రమే కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాల్లో మాత్రమే ఈ సందడి నెలకొంటుంది.

కొత్త కళ..

ఒకప్పుడైతే ప్రతి పల్లెలో ఎన్నో పూల చెట్లు కనిపించేవి. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గోరింట, గన్నేరు, పోకబంతి, చామంతి, బంతి, రుద్రాక్ష, మల్లే, మందారం, నంది వర్ధనం లాంటి రకరకాల మొక్కలుండేవి. వీటి మధ్య ఉండే వాకిలి ప్రతి రోజూ ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు పెడితే ఆ లోగిల్లో అందమే వేరుగా ఉండేది. అంతలా ఆ ఇంటికి కళ వచ్చేది. అందుకే ఒకప్పుడు పల్లెల్లో కనిపించే ఇంటి మట్టిగోడలపై ఎర్రమట్టి అలికి, సున్నంతో ముచ్చటైన ముగ్గులు వేసుకోవడం కనిపించేంది. ఇంటి ముందర ఉండే అరుగులకు జాజుపూసి తెల్లటి సున్నంతో ముగ్గు పెడితే కొన్ని ఏండ్ల వరకు ఉండేవి.

మోడ్రన్ మస్తు మస్తు..

అనేక సంప్రదాయాలు, సంస్కృతులు కనుమరుగవుతున్నా, ముగ్గుకు మాత్రం ప్రాధాన్యత తగ్గడంలేదు. ఈ ముగ్గు శాస్త్రం దినదినం మగువల చేతుల్లో మరింత మెరుగుపడుతూనే ఉన్నది. ఒకప్పుడు నక్షత్రాలు పోలినట్లు సుద్దపిండితో పురుడు పోసుకున్న ముగ్గు, ఇపుడు కొత్త పుంతలు తొక్కుతున్నది. ఒకదానికి మించి మరొకటి, వేటికవే గొప్పగా కనిపిస్తున్నాయి. చుక్కల ముగ్గులు, రకరకాల డిజైన్ల రూపంలో ఆకట్టుకుంటున్నాయి. ఒక్కో ముగ్గు, ఒక్కో రకమైన కాన్సెప్ట్‌తో ఆవిష్కృతమై ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నేటి యువతుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. సంప్రదాయ ముగ్గులను కొనసాగిస్తూనే కొత్త రకం ముగ్గులను సృష్టిస్తున్నారు నేటి తరం మగువలు. దేవుళ్లు, స్వాతంత్య్రోద్యమకారుల రూపాలను, సంస్కృతీ సంప్రదాయాలను ముగ్ధ మనోహరమైన ముగ్గుల్లో ప్రతిబింబిస్తున్నారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ సంస్థలు రకరకాల ముగ్గులు, డిజైన్లను డెవలప్ చేసి, ప్రత్యేక సైట్లలో అందుబాటులో ఉంచుతున్నాయి. సంప్రదాయ ముగ్గును ప్రోత్సహించేందుకు పోటీలు కూడా నిర్వహిస్తున్నాయి. విజేతలకు మంచి బహుమతులు అందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని, కళను పరిరక్షిస్తున్నాయి. వీటిస్ఫూర్తితో నేటి ఆధునిక మహిళలు వారి అభిరుచులు, ఆలోచనలకనుగుణంగా కొత్త కొత్త రంగవల్లులకు రూపం పోస్తున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకున్న ఇష్టాన్ని చాటుతున్నారు.

చెరగని హరివిల్లు..

పాతికేళ్లలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగింది. అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చింది. జనారణ్యంలో ఇరుకిరుకుగా బతకాల్సి వస్తున్నది. నాడు ఎవరింటి ముందు చూసినా విశాలంగా వాకిలి కనిపించినా, నేడు బైక్ పార్కింగ్‌కే చోటు కష్టమవుతున్నది. అద్దెకుండే వారికైతే అదీ గగనమే అవుతున్నది. నగరాల్లోనే కాదు, పల్లెటూళ్లలోనూ ఇదే పరిస్థితి. ముగ్గులకు జానెడు స్థలం కూడా దొరకడం లేదు. అయినా ముగ్గు చెదరడం లేదు. ఇంటి ముందు ఉండే గచ్చుపై పశువుల పేడతో కల్లాపి చల్లేందుకు కుదరకపోయినా, నీళ్లతో శుభ్రం చేసి, చాక్‌పీస్‌లతో ముగ్గులు వేస్తున్నారు. కొందరైతే చెరిగిపోని విధంగా రంగులతో రంగవల్లులు వేయిస్తున్నారు. ఇంటిలోపల ముగ్గురాళ్లతోగానీ, సుద్దరాళ్లతో గానీ వేస్తున్నారు. కొందరైతే కొంతకాలం పాటు ఉండేలా పెయింట్‌తో ముగ్గుల డిజైన్లు వేయిస్తున్నారు. కానీ, ఆ ముగ్గు సంస్కృతిని మాత్రం మరిచిపోవడం లేదు.

అనేక ప్రయోజనాలు..

ముగ్గు వల్ల అనేక ప్రయోజనాలుంటాయని మన పెద్దలు చెబుతుంటారు. హేమంత రుతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉండడం వల్ల వాతావరణం చల్లగా ఉండి క్రిమికీటకాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుంది. ఇంటి ముంగిళ్లలో ఆవు పేడతో అలుకుచల్లి, సుద్ద లేదా తెల్లపిండితో ముగ్గులు వేయడం వల్ల, ఒక రసాయనిక ప్రక్రియ జరిగి ఆరోగ్యానికి మేలు చేసే ఒకరకమైన వాయువు వెలువడుతుంది. దీని ద్వారా క్రిమికీటకాలు దరిచేరవు. ఇంకా ముగ్గులు వేయడం వెనుక శాస్త్రీయ, ఆరోగ్య, ఆధ్యాత్మిక రహస్యాలు కనిపిస్తాయి.

ఆరోగ్య 'యోగ'ం..

మహిళలు వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న, చూసిన ముగ్గును గుర్తుకు తెచ్చుకుని వేయడం వలన ధారణ శక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల ఇరుగు పొరుగుతో స్నేహం బలపడుతుంది. ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో శ్వాసను నియంత్రిస్తూ, వివిధ భంగిమల్లో కూర్చుని ముగ్గులు వేయడం యోగా సాధనే అని యోగా గురువులు చెబుతున్నారు. త్రికోణాసనం, పాదహస్తాసనం, మూలాసనం, పాశాసనం లాంటి భంగిమల్లో కూర్చొని రంగవల్లులు వేయడం ద్వారా యోగా చేసినట్లేనని పేర్కొంటున్నారు.

మనస్తత్వాలు..

వేసే ముగ్గులను బట్టి మహిళల మనస్తత్వాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు! ముగ్గు గీతలు సన్నగా ఉంటే వారు పొదుపరులనీ, అందానికి ప్రాధాన్యత ఇస్తారనీ, గీతలు దొడ్డుగా ఉంటే వారు నిష్కల్మశ మనస్తత్వం ఉంటుందని అంటున్నారు. లతలు, తీగలు, పూలు, జంతువుల ముగ్గులు వేసే వారు స్నేహ శీలురనీ, ప్రకృతి ప్రేమికులనీ, హాస్య చతురులని చెబుతారు. సూర్యుడు, చంద్రుడు, తామరపూలు తదితర ముగ్గులు వేసే వారు సంప్రదాయాన్ని ఇష్టపడుతారని అంటున్నారు.

ముగ్గు.. ఆడపడుచుల మునివేళ్ల లోంచి జాలువారుతుంది! వాకిళ్లలో వర్ణరంజితమవుతుంది! తెలుగింట రంగుల పూదోటను తలపిస్తుంది! ముఖ్యంగా సంకాంత్రి పండుగకు సరికొత్త శోభను తెస్తుంది! అందుకే ఈ ముగ్గు నేటికీ ముచ్చట గొలుపుతున్నది! నేడు ఆధునికతతో జత కలిసి కొత్త పుంతలు తొక్కుతున్నది! ఒక్క వాకిళ్లకే పరిమితం కాకుండా మరెన్నో వస్తువులకు డిజైన్లుగా మారి ఆకర్షిస్తున్నది!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ





మహిళలకు ప్రత్యేకం..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగే. పండుగ రోజుతో పాటు మరో రెండు రోజులు ఇంటి పరిసరాలంతా ముగ్గులతో నింపివేస్తాం. మిగతా పండుగల కంటే సంక్రాంతి మహిళలకు ప్రత్యేకం. విద్యార్థులు, యువతులు ఈ పండుగ కోసం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు.

-ప్రతిభ, కరీంనగర్

వారం ముందు నుంచే..



సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుందంటే ముగ్గులపై ఆసక్తి పెరుగుతుంది. పేపర్లో వచ్చే ముగ్గులతో పాటు ముగ్గుల పుస్తకాల నుంచి సేకరిస్తాం. వాకిలికి సరిపడే ముగ్గులను ఎంచుకొని వేస్తాం. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను ఎక్కువగా వేస్తుంటాం.

- స్వర్ణ, కరీంనగర్

సంక్రాంతి గుర్తు చేస్తుంది..



ముగ్గులతో మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు చెప్పొచ్చు. ఇప్పటి తరం మహిళలు ప్రతిరోజూ ముగ్గులు వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. అమ్మమ్మలు, తాతయ్యలు పండుగల విశిష్టతపై నేటి తరం వారికి అవగాహన కల్పించాలి. సంవత్సరంలో మూడు రోజులైనా మన సంప్రదాయాలను సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుంది.

- భూలక్ష్మి, కరీంనగర్

పండుగల విశిష్టత చెప్పాలి..



పండుగల విశిష్టతను నేటితరం వారికి అవగాహన కల్పించాలి. భారతదేశం అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. పండుగల సందర్భంలోనైనా యువతరానికి వాటి ప్రాముఖ్యత వివరించాలి.

- మంజుల, కరీంనగర్

ముగ్గులతో వ్యాయామం..



ముగ్గులు వేయడం వల్ల ఇంటికి శోభ రావడమే కాకుండా మహిళలకు, యువతులకు మంచి వ్యాయామం అవుతుంది. చేతులను అటూ, ఇటూ కదుపుతూ వేస్తుండడం వల్ల శారీరక శ్రమ అవుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

- రేణుక, కరీంనగర్

ఇళ్లంతా అందమే..




ప్రతి రోజూ ముగ్గులు వేస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనబడుతుంది. ఇక సంక్రాతి పండుగ రోజుల్లో ప్రతి రోజూ తీరొక్క రంగులతో ముగ్గులు వేసి వాకిళ్లను నింపేస్తాం. ముగ్గులతోనే పండుగ వాతావరణం కనబడుతుంది.

- శ్రీలత, కరీంనగర్

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ - మూసాపేట్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
విశ్వనాథ్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
మేగా - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు


శ్రీనివాస్‌తో రాజు, వేణు

చందుర్తి : ఇటీవలే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయం ఆవరణలో శనివారం టీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర ఈర్లపల్లి రాజు కలిసి అభినందనలు తెలిపారు. విధులు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. రాజు వెంట సనుగుల ఎంపీటీసీ మాదాసు వేణు, హైమద్, నేరళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెలను అమ్మిన ఇద్దరిపై కేసు

ఓదెల: ప్రభుత్వం అందించిన సబ్సిడీ గొర్రెలను మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన మహేశ్, స్వామి ఇటీవల అమ్మినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఎస్‌ఐ ఓంకార్‌యాదవ్ తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలను శానగొండ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో అమ్ముతుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. మహేశ్ సబ్సిడీ గొర్రెలు 21తో పాటు మరో16, స్వామి 20గొర్రెలను అమ్మినట్లు వివరించారు. వారి ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

దేశంలో నెంబర్ 1గా నిలపాలి

- ఎస్టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంటు ఏర్పాటుకు ఆదేశం
- విద్యుత్ కేంద్రం సమీక్షా సమావేశంలో సీఎండీ శ్రీధర్



మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

(మంచిర్యాల ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఉన్న సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం(ఎస్టీపీపీ) కేంద్రాన్ని జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో నిలపాలని సింగరేణి సీఎండీ శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆ కేంద్రం డిసెంబర్‌లో జాతీయ స్థాయిలో 4వ స్థానాన్ని సాధించడంపై విద్యుత్ కేంద్రం అధికారులు, సిబ్బందిని సీఎండీ అభినందించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దీనిని దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. డిసెంబర్‌లో ఎస్టీపీపీలోని యూనిట్-1 ప్లాంటు 100 శాతం పీఎల్ఎఫ్, యూనిట్-2 ప్లాంటు 99 శాతం సాధించడంపై అభినందనలు తెలిపారు. డిసెంబర్‌లో స్టేషన్ సాధించిన 99.5 శాతం పీఎల్ఎఫ్‌తో ఈ ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల కాలంలో 90 శాతం సగటు పీఎల్ఎఫ్‌కు ఈ కేంద్రం ఎదిగిందని వివరించారు. దీంతో దేశంలోని అత్యుత్తమ 25 ప్లాంట్ల జాబితాలో నాలుగో స్థానం సాధించిందని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల్లో కూడా మంచి సామర్థ్యంతో పని చేసి అత్యుత్తమ పీఎల్ఎఫ్‌తో దేశంలోనే నెంబర్ - 1 స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇది సింగరేణి, తెలంగాణ రాష్ర్టానికి మంచి పేరు తెస్తుందని పేర్కొన్నారు. ప్లాంటు ప్రారంభం నుంచి నేటి దాకా రాష్ర్టానికి 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో పూర్తి సామర్థ్యంతో ప్లాంటు నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా కృషి చేయాలని అధికారులు, ఉద్యోగులకు సీఎండీ శ్రీధర్ పిలుపునిచ్చారు.

వేగంగా పూర్తి చేయాలి

సింగరేణి వ్యాప్తంగా సోలార్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలపై సీఎండీ సమీక్షించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీపీపీలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయాలనీ, పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎస్ శంకర్, చీఫ్ కో ఆర్డినేటర్ ఎల్ లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్ కుమార్ సూర్, చీఫ్ ఓ అండ్ ఎం జేఎస్ సింగ్, జీఎం (ఎస్టీపీపీ) బీ రాజేశ్, జీఎం(ఎఫ్ అండ్ ఏ) నర్సింహామూర్తి, జీఎం (సివిల్) వసంత్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ

రామగిరి : ఆర్జీ -3, ఏపీఏ డివిజన్‌లో పని చేస్తున్న కార్మికులకు సోమవారం నుంచి ఆయా గనుల కార్యాలయాల వద్ద సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ చేయనున్నట్లు పర్సనల్ మేనేజర్ ధన్‌పాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2017 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఎంపీఎఫ్ చిట్టీలను అందజేస్తారని వివరించారు. కార్మికులు తమ గనుల్లోని పర్సనల్ విభాగం అధికారులను సంప్రదించాలని సూచించారు.

9న ముత్యాల ముగ్గుల పోటీలు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: ఆర్జీ-1 సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి ప్రకటనలో తెలిపారు. జీఎం కాలనీలోని గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు చేపట్టనున్న పోటీల్లో కార్మికుల గృహిణులు, సేవా సమితి మహిళలు, పారిశ్రామిక ప్రాంత యువతులు, మహిళలు పాల్గొనవచ్చని వివరించారు. చక్కని ముగ్గులు వేసిన వారిని గుర్తించి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

ఎస్సార్పీ-1 గని వార్షిక లక్ష్యసాధన

సీసీసీ నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1గనికి నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని ఛేదించింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 1,20,000 ఉత్పత్తికి 1,20,503 ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించిందని ఏరియా జీఎం సుభాని తెలిపారు. గనికి నిర్దేశించిన లక్ష్యాన్ని మూడు నెలల ముందుగానే సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. గని కార్మికులు, మేనేజర్ వెంకటరమణ, ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, సూపర్‌వైజర్లను ఆయన అభినందించారు.

జీడీకే-1లో విష వాయువుల లీక్

- తప్పిన భారీ ప్రమాదం
- అధికారుల అప్రమత్తతో కార్మికులకు తప్పిన ముప్పు



గనిలోకి వెళ్తున్న రెస్క్యూ టీం కార్మికులు

గోదావరిఖని/ఫెర్టిలైజర్‌సిటీ: ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-1 ఇంక్లైన్‌లో శనివారం సాయంత్రం విష వాయువులు వెలువడగా, కార్మికులందరూ క్షేమంగా బయటకివచ్చారు. గనిలో రెండో షిఫ్టులో 185 మంది కార్మికులు విధుల్లోకి దిగారు. గనిలోకి దిగిన మూడు గంటల అనంతరం సాయంత్రం 6 గంటలకు ఫ్యాన్‌లో నుంచి పొగలు రావడంతో గనిపై ఉన్న అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే కార్మికులందరిని గని పైభాగానికి చేర్చారు. గని మేనేజర్ రమణ, ఏజెంట్ సాంబయ్యతో పాటు 28 మంది ఉన్న నాలుగు రెస్క్యూ టీంలు ఆక్సిజన్ సిలిండర్లతో రక్షణ చర్యలు చేపట్టేందుకు గనిలోకి దిగారు. రాత్రి 9.30 గంటలకు గనిలోని రెండు సీమ్‌లు నడుస్తుండగా, 4వ సీమ్‌లో 43వ లెవల్‌లో 6,7 కాల్ మధ్య పాత బొగ్గు కుప్పకు నిప్పంటుకొని విష వాయువులు వెలువడుతున్నాయని గుర్తించారు. ఆ దిశగా రెస్క్యూ టీం సిబ్బంది బొగ్గును ట్రెంచ్ చేస్తున్నారు. రాత్రి 11 గంటలకు రక్షణ చర్యలు పూర్తయి యథావిధిగా నైట్ షిఫ్టు విధులు నిర్వహిస్తామని గని అధికారులు తెలిపారు. ముందస్తు చర్యగా గని పైభాగాన ఆంబులెన్సుతోపాటు అత్యవసరంగా సేవలు అందించేందుకు సిబ్బందిని ఉంచారు. మొదటి షిఫ్టు విరామ సమయంలోనే కొంత వేడి పొగలను ఫ్యాన్ వద్ద గుర్తించారు. అంతా పట్టించుకోకపోవడంతో 2వ షిఫ్టులో విష వాయువులు లీకైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ విష వాయువులు లీక్ కావడంతో రెండో షిఫ్టు పనులు నిలిచిపోయాయి.

సృజనాత్మకతను పెంచుకోవాలి



మాట్లాడుతున్న జీఎం

యైటింక్లయిన్‌కాలనీ : గృహిణులు, విద్యార్థినులు ముగ్గులు వేయడంలో సృజనాత్మకతను పెంచుకోవాలని ఆర్జీ-2 జీఎం విజయబాబు, టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆవరణలో ముగ్గుల పోటీ బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడారు.

ఆకట్టుకున్న రంగవల్లులు..

వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో విద్యార్థినులు, గృహిణులు దాదాపు 125మంది పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మహిళలు వివిధ రంగులతో వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కండెం సురేశ్ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కొండమీది రవీందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, కండెం వేణుగోపాల్ మారుపాక కృష్ణ, ఆరిగెల వెంకటేశ్, తంగళ్లపెల్లి నాగార్జున, మహివర్మ, నాగరాజు, ఉపేందర్, శ్రీకాంత్, అరుణ్, అనిల్, హరీశ్, రావికంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

రామగుండంరూరల్: టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని రామగుండంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి భగవాన్‌రావు అధ్యక్షతన చేపట్టిన సమావేశంలో నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. పట్టణంలోని 1,2,49,50 నాలుగు డివిజన్లలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు తెలియ జేయాలని కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలయ్యేలా అందరం కష్టపడి పనిచేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోదాటి ప్రవీణ్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు అహ్మద్‌బాబు, ముక్కెర శ్రీనివాస్, ఎస్‌డీ వాజిద్, ఈదునూరి నర్సింగ్, ఎండీ అబిబ్, మల్లేశ్, రషీద్, సంపంగి శ్రీనివాస్, అయిలినేని సాంబశివరావు, ఎస్‌డీ అబ్బాస్, ఎస్. శ్రీనివాస్, నిస్సార్ హైమద్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి వేడుకలు చేసుకుంటున్న నాయకులు

అర్హులకు అందాలి

టీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని బసంత్‌నగర్‌లో నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ముఖ్యనాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆడెపు రాజేశం మాట్లాడుతూ, అర్హులైన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు దేవానందుల రాజమౌళి, ఉపసర్పంచ్ ముత్యం సంతోష్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ నారాయణ, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మాదాసు రాజేశం, పార్టీ మండలాధ్యక్షుడు చిట్టబోయిన రాజ్‌కుమార్, నాయకులు పొన్నం సత్తయ్య, నగునూరి రమేశ్, బొడ్డు రాయమల్లు, తిరుమలాచారి, రాజేశం, పోల అశాలు, తదితరులున్నారు.

రానున్న రోజులు టీఆర్ఎస్ పార్టీవే..

అంతర్గాం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనీ, రాబోయే రోజులు టీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి పేర్కొన్నారు. పొట్యాలలో శుక్రవారం రాత్రి ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు పునరావాస కాలనీలో గృహాల ఎదుట డ్రైనేజీ బిల్లులు ఇప్పించాలనీ, 18 ఏండ్లు నిండిన యువతులకు ప్యాకేజీ పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఈ గ్రామంలో రూ.కోటి 67 లక్షలతో అభివృద్ధి పనులు చేయించారనీ, రూ.67లక్షలతో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని నారాయణరెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణను రానున్న రోజుల్లో గెలిపించాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తోక రాజేందర్ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, సర్పంచ్ మస్కం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు తీగుట్ల రాజయ్య, బాలసాని అంజయ్య, జాఫర్, గౌస్ పాషా, ఆంగోతు లాలు నాయక్, వెంకటేశ్, హన్మంతు, నరేశ్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: వచ్చేనెల 21 నుంచి 25వ తేదీ దాకా బెంగళూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడలకు ఎంపికైన సింగరేణి మేడిపల్లి ఓసీపీ కార్మికులను అధికారులు, తోటి కార్మికులు శనివారం అభినందించారు. గత డిసెంబర్ 29న బెల్లంపల్లిలో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పోటీల్లో మేడిపల్లి ఓసీపీ కార్మికులు కటకం రఘు, పైడాకుల సంపత్ పాల్గొని స్వర్ణ పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈమేరకు వీరిని ప్రాజెక్టు ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎం.నరేందర్, గని మేనేజర్ గోవిందరావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు తిరుపతి, పి.శ్రీనివాస్, రాఘు వేందర్‌రావు, సుజిత్, టీబీజీకేఎస్ నాయకులు దామోదర్, జనగాం శ్రీనివాస్ గౌడ్, భగవాన్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం

ntnews.com ntpdpl.com

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కావాలి : ఆర్టీసీ చైర్మన్

రాంమందిర్ ఏరియా: ప్రతి ఒక్క విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆకాంక్షించారు. పవర్‌హౌస్ కాలనీలోని స్ప్రిక్టా ఇంగ్లిషు మీడియం పాఠశాలలో 'ఆటోమేషన్ ఇన్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' వర్క్‌షాపును శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, వంగ వీరస్వామి, ట్రస్మా అధ్యక్షుడు అదర్‌సండె సమ్మారావు, హెచ్‌ఎం సాయి లీలా శ్యాం, కరస్పాండెంట్ సత్యనారాయణరెడ్డి, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ మోక్షిత్ అనుదీప్, రిత్విక్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఆర్టీసీ చైర్మన్ అభినందించారు.

పుట్ట లింగమ్మ ట్రస్టు ఆర్థిక సహాయం

పాలకుర్తి: పాలకుర్తి మండలం రాణాపూర్‌లో పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు శనివారం రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల 'మన ఊరు మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి వచ్చినప్పుడు గ్రామానికి చెందిన శనిగరపు నీలిమ పరిస్థితిని చూసి చలించి రూ.20వేలు ఆర్థికసహాయం చేస్తానని అంగీకరించారు. నీలిమ భర్త చనిపోగా, ఇద్దరు ఆడపిల్లల పోషణ భారమైంది. దీనికితోడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ అత్త కూడా ఉండడంతో ఎమ్మెల్యే ఆమె పరిస్థితిని అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆడెపు శ్రీనివాస్, బయ్యపు దేవేందర్ రెడ్డి, లీడర్ రాజయ్య, అంబటి కొండాల్, సది, సతిరుపతి, నరేశ్, కమలాకర్, గోవర్ధన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తపై అవగాహన

యైటింక్లయిన్ కాలనీ : తడి పొడి చెత్తపై కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్‌లో ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. స్పందన మోడల్ పాఠశాల శానిటరీ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి స్థానికులకు తడి పొడి చెత్తపై వివరించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కోండ్ర స్టాలిన్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈ జమీల్, సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, బిల్ కలెక్టర్ రవి, ఆర్పీ మీనా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పాలకుర్తి: కన్నాలకు చెందిన కన్నం యశోదకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎంపీటీసీ సభ్యురాలు దేవీ స్రవంతి శనివారం అందజేశారు. కన్నం యశోద అనారోగ్యానికి గురికాగా, హైదరాబాద్‌లో చికిత్స పొందింది. విషయం ఎమ్మెల్యే పుట్ట మధు దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.12వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయించినట్లు వివరించారు. కార్యక్రమంలో దేవీ లక్ష్మీనర్సయ్య, విజయ్, వినీత్, రోహిత్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం కాంటాక్టు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఈసాల తక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎం.ఎస్ రాజ్‌ఠాకూర్, ప్రధాన కార్యదర్శి ఎల్లంకి రాజయ్య తెలిపారు. గత ఫిబ్రవరిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో రాజ్‌ఠాకూర్ ప్యానల్ గుర్తింపు సంఘంగా విజయం సాధించగా, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను శనివారం ఎన్నుకున్నారు. కర్మాగారంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర శ్రీనివాస్ యాజమాన్యంతో చర్చిస్తారని యూనియన్ అధ్యక్షుడు చెప్పారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడంపై ఆయన అభిమానులు హర్షం వ్యక్తంచేశారు. మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు యాజమాన్యంతో కార్మికసమస్యలు చర్చించి పరిష్కరిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఫర్టిలైజర్‌సిటీ: గంగానగర్ నుంచి జీఎం కాలనీ వైపు నడుచుకుంటూ వస్తున్న సింగిరెడ్డి పల్లెకు చెందిన బుర్ర శ్రీనివాస్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా, గాయపడ్డాడు. దీంతో ఆయనను 108 ద్వారా గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

దాడిలో గాయపడి దవాఖానలో మృతి

ఫర్టిలైజర్‌సిటీ: నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన ఘర్షణలో గాయపడిన మల్లికార్జున నగర్‌కు చెందిన ఇరుగురాల సతీశ్ (21) చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమాన్ నగర్‌కు చెందిన సందీప్, నీలం రాజేందర్, మరికొందరు తమ ఇంటి వద్ద వేడుకలు చేసుకుంటున్నారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన సతీశ్‌తో గొడవ జరిగింది. సందీప్, రాజేందర్, మరో ఇద్దరు క్రికెట్ బ్యాట్‌తో సతీశ్ తలపై కొట్టగా, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. సతీశ్ తండ్రి ఫిర్యాదు మేరకు సందీప్, రాజేందర్‌తో పాటు మరో ఇద్దరిపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు.

సీతారామచంద్రస్వామి కల్యాణం

■ వేడుకలకు ఆర్టీసీ చైర్మన్ కుటుంబ సభ్యులు హాజరు ■ భక్తులకు అన్నదానం



పూజల్లో ఆర్టీసీ చైర్మన్ కుటుంబం, ఆలయ కమిటీ చైర్మన్

జ్యోతినగర్: ఎన్టీపీసీ భీమునిపట్నం చిలుకలయ్యగుడి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్తాబు చేసిన వేదికలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకుడు గోవర్ధన సీతారామాచార్యులు, వేదపండితులు గోవర్ధనగిరి నరసింహాచార్యులు, చినజీయర్‌స్వామి శిష్యులు నూతన వస్త్రాలను అలంకరించి తలంబ్రాలు, మేళతాళాల మధ్య కల్యాణాన్ని చేశారు. కల్యాణానికి ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, కార్పొరేటర్ సోమారపు లావణ్య, అరుణ్‌కుమార్ హాజరుకాగా, వేదపండితులు ఆశీర్వచనం చేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అయ్యప్ప స్వాములు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెప్యాల రామారావు, టీఆర్‌ఎస్ నాయకులు నీరటి శ్రీనివాస్, సుద్దాల గోపాల్, భరత్‌గౌడ్, బోయినిపల్లి వేంకటేశ్వర్‌రావు, సాగి కిషన్‌రావు, మున్సిపల్ కార్పొరేటర్ సత్యప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు సభ్యులు కేశవరావు, రాధికంటి ఈశ్వర్, సత్యనారాయణరావు, బందారపు యాదగిరిగౌడ్, మాధవరావు, అమరేందర్‌రావు, శరత్‌రావు, వెంకటరామారావు తదితరులున్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ చైర్మన్

జ్యోతినగర్: డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ శనివారం ఆవిష్కరించారు. ఆ సంఘం రామగుండం నాయకులు ఆర్టీసీ చైర్మన్ తన ఇంట్లో క్యాలెండర్, డైరీని విడుదల చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి రాజమౌళి, రామగుండం శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు టి రామస్వామి, ఈర్ల రమేశ్, నాయకులు హరిప్రసాద్, శ్రీనివాస్, సీహెచ్ స్వరూప్ చంద్, కృపాకర్, బి కిరణ్ తదితరులున్నారు.

టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

రామగుండంరూరల్: టీఆర్‌ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో రామగుండంలోని జెన్‌కో క్రీడా మైదానంలో విద్యార్థినులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొని రంగవల్లులు వేశారు. పోటీల్లో చందనా గ్రూప్(ప్రథమ), సరళ గ్రూప్(ద్వితీయ) స్వాతి గ్రూప్(తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి,1, 2వ డివిజన్ కార్పొరేటర్లు బద్రి రజిత, నస్రీన్‌బేగం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు దీటి బాలరాజు, కందుల పోచం, ఉస్మాన్ షరీఫ్, బద్రిరాజు, మేకల మైసయ్య,క్రిష్ణమూర్తి, జహంగీర్‌అహ్మద్, సారయ్య, సలీం, నిఖిల్, చరణ్, ప్రదీప్, అఖిల్, చాంద్, శివ, సాయి, రవి, సెయింట్‌జోసఫ్ స్కూల్ హెచ్‌ఎం నోయల్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్ కాలనీ : జిల్లా అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ ఆధ్వర్యంలో పోతన కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు చేపట్టి, విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని సివిల్ జడ్జి అరుణ, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో గొడుగు రమేశ్, మేకల మల్లేశ్‌యాదవ్, గంటనారాయణ, ముక్కెర లక్ష్మీనారాయణగౌడ్, పోన్నం శ్రీనివాస్‌గౌడ్, బొల్లపెల్లి లక్ష్మయ్య, సురభి శ్రీధర్, నవీన్ పాల్గొన్నారు.

ఆశ్రమానికి సామగ్రి అందజేత

రాంమందిర్ ఏరియా: ఎన్టీపీసీ సీఎస్ఆర్ సీడీ ఆధ్వర్యంలో ఆర్‌సీఓఏ క్లబ్ దగ్గర ఉన్న ఆదరణ నిస్సహాయ అనాథ పిల్లల ఆశ్రమానికి శనివారం ఎన్టీపీసీ సేఫ్టీ అసోసియేషన్ సారథ్యంలో దీప్తి మహిళా సమితి ప్రెసిడెంట్ దీపా దుబే, గీత, వాణి, ఏజీఎం ఇస్లాం, జీవన్ రాజు, సుదర్శన్, లక్ష్మీనారాయణ సమక్షంలో రూ.లక్ష విలువైన సామగ్రిని అందజేశారు. ఫ్రిజ్, బెడ్స్, ఐరన్‌కాట్స్, టేబుల్, ఫ్యాన్స్ తదితర వస్తువులు ఆశ్రమ నిర్వాహకురాలు ఈవీ లక్ష్మి, కృష్ణకు ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు సుదర్శన్ బాబు, రాజ నర్సయ్య, శ్రీనివాస్, విజయ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ

జ్యోతినగర్: సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఈడీసీ మిలినీయం హాల్‌లో ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతికి చెందిన 129 మంది విద్యార్థినులకు ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు దీపా దూబే సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఏజీఎం రఫీక్ ఉల్ ఇస్లాం, డీజీఎం జీవన్‌రాజు, దీప్తి మహిళా సేవ సమితి ఉపాధ్యక్షురాలు గీతా ప్రసాద్, కార్యదర్శి పద్మశ్రీ, సభ్యులు, గోదావరిఖనికి చెందిన ఉర్దూ మీడియం, ఎన్టీపీసీ దుర్గయ్యపల్లి, రామగుండం పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ఉన్నారు.



ఆశ్రమంలోని పిల్లలతో ఎన్టీపీసీ అధికారులు

గ్రామర్ బుక్కుల పంపిణీ

పాలకుర్తి: కుక్కలగూడూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఇంగ్లిష్ గ్రామర్ బుక్కులను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఆంగ్లం ఐ పాస్' ప్రశ్నావళి పుస్తకాలను మండల విద్యాధికారి జింకా మల్లేశం విద్యార్థులకు అందజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు జగదీశ్వర్ 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని ఉచితంగా అందజేయడం అభినందనీయమని ఎంఈఓ కొనియాడారు. కార్యక్రమంలో టీచర్లు ఆనందం, ప్రతాపచారి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, విద్యాకమిటీ సభ్యులు ఉన్నారు.

విహారయాత్రలో విద్యార్థులు

పాలకుర్తి: బసంత్‌నగర్ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయానికి అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నతపాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు వచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు, సర్పంచ్ మడ్డి శశికళ, టీఆర్‌ఎస్ నాయకులు మడ్డి వెంకటేశ్‌గౌడ్ పాల్గొని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటుచేశారు. విద్యార్థులు రోజంతా ఆటవీప్రాంతంలో ఆనందంగా గడిపారు.

30 శాతం నిధులు కేటాయించాలి

రామగుండం కార్పొరేషన్ : గోదావరిఖని నగరం శివారు గోదావరి నదీ తీరాన నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో వచ్చే ఆదాయంలో 30 శాతం జనగామలోని పురాతన శివాలయానికి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. జాతర నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించే శ్రీ కోదండరామాలయ ఎగ్జిక్యూటివ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ, 1992 జనగామ శివారు ప్రాంతంలో నిర్వహిస్తున్నందున అప్పటి ఆర్జీ-1 సీజీఎం జాతర ఆదాయంలో 10 శాతం కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అయినా కేవలం 10 వేలు అందజేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. కొన్నేండ్లుగా 30 శాతం ఆదాయం కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా జాతర కమిటీ, సింగరేణి అధికారులు జనగామ శివాలయం కోసం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో తోకల రమేశ్, మారెం వెంకటేశ్వర్లు, ఇరుగురాల శివకుమార్, దాసరి ఆనందం, పైడిపల్లి శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పుట్టిన రోజు వేడుకలు

రామగుండంరూరల్: డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను రామగుండంలోని జెన్‌కో గ్రౌండ్‌లో పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి హాజరై, కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నస్రీన్‌బేగం, నాయకులు కందుల పోచం, మేకల మైసయ్య, ఉస్మాన్ షరీఫ్, క్రిష్ణమూర్తి, జహంగీర్, మడ్డి అన్వేష్, రవికుమార్ తదితరులున్నారు.

మిషన్ కాకతీయ

పనుల పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ: మిషన్‌కాకతీయ మూడో విడతలో భాగంగా రూ. 16 లక్షలతో ఎల్కలపల్లిలోని గట్లకుంట చెరువులో కొనసాగుతున్న మత్తడి పనులను నీటి పారుదల శాఖ డీఈ రవికుమార్, ఏఈ శ్రావణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య శనివారం పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, నిర్దేశించిన సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట సర్పంచ్ పల్లె శ్రీనివాస్ తదితరులున్నారు.



- ₹40వేల కోట్లతో సంక్షేమ పథకాలు
- ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ
- 99మందికి 'కల్యాణ లక్ష్మి', 'షాదీముబారక్' చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్

పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న కేసీఆర్

రామగుండం కార్పొరేషన్ : 'కల్యాణలక్ష్మి', 'షాదీముబాకర్' పథకాల అమలు చేసి, సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా మారారని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గ పరిధిలోని రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలోని 99 మంది లబ్ధిదారులకు 'కల్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యమ సమయంలో పేద తల్లిదండ్రులు ఆడబిడ్డ పెళ్లి కోసం పడ్డ కష్టాలను కేసీఆర్ స్వయంగా చూసి చలించిపోయారని, ఏ పేద తల్లిదండ్రులు తమ ఆడబిడ్డ పెళ్లికి కష్టాలు పడవద్దనీ ఆనాడే భావించారన్నారు. రాష్ట్రం సిద్ధించాక, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం 'కల్యాణ లక్ష్మి', 'షాదీముబాకర్' పథకాలు ప్రవేశ పెట్టి, పేదల బాధలు పంచుకుంటున్నారన్నారు. దేశంలో ఏ ఒక్క నాయకునికి తట్టని ఆలోచనను ఆచరణలో చూపిన మహానుభావుడు మన సీఎం అన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో పురుడు పోసుకుంటున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కేటాయించని విధంగా మన రాష్ట్రంలోనే ఏటా ₹40 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ విస్తీర్ణం ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో కూడా ఇది సాధ్యం కావడం లేదన్నారు. అక్కడ కేవలం 10శాతం మాత్రమే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామగుండం ఎంపీపీ ఆడెపు రాజేశం, వైస్ ఎంపీపీ పవన్‌కుమార్, కార్పొరేటర్లు నస్రీన్ బేగం, కత్తెరమల్ల సుజాత, దాసరి సావిత్రి, సింహాచలం మాధవి, ముప్పిడి సత్యప్రసాద్, నాయకులు మంచికట్ల బిక్షపతి, బక్కి కిషన్, సింహాచలం రత్నాకర్, నీరటి శ్రీనివాస్, రాజు, సమ్మారావు తదితరులు ఉన్నారు.

డయల్ 100కు విశేష స్పందన

- నెలలో 1862 ఫిర్యాదులు.. 78 కేసులు నమోదు

ఫర్టిలైజర్‌సిటీ: రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో శాంతి భద్రతల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100కు విశేష స్పందన లభించిందని సీపీ విక్రమ్ జిత్ దుగ్గల్ తెలిపారు. తగాదాలు, రహదారి ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు ఆపద సందర్భాల్లో ప్రజలు డయల్ 100 సేవలను ఉపయోగిస్తున్నారన్నారు. గత డిసెంబర్‌లో 1862 అత్యవసర ఫిర్యాదులు వచ్చాయనీ, వాటిపై సంబంధిత పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. వాటిలో 78 ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. శారీరకమైన నేరాలకు సంబంధించి 182 ఫిర్యాదులు రాగా, వాటిలో 13 కేసులు, మహిళలపై జరుగు నేరాలకు సంబంధించి 151 ఫిర్యాదులు రాగా, 2 కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబంధించిన 571 ఫిర్యాదులు రాగా, 52 కేసులు, స్థిర, చర నేరాలకు సంబంధించి 25 ఫి ర్యాదులు రాగా, 1 కేసు, ఆత్మహత్య, ఆత్మహత్యా యత్నానికి సంబంధించి 159 ఫిర్యాదులు రా గా, 10 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. ఇతర ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూం ఇన్‌చార్జి శ్రీనివాస్, ఎస్సై శ్యాంసుందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, భాస్కర్, ఐటీ కోర్ ఇన్‌చార్జి రాము, సత్యనారాయణ, సుమన్, సంపత్, అనిల్, సతీశ్, సత్తయ్య, బాలకృష్ణను సీపీ అభినందించారు.

భూముల వివరాలు సవరించాలి



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వాకటి కరుణ

- తప్పులు లేకుండా పక్కాగా ఉండేలా చూడాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో భూ పరిపాలన డైరెక్టర్ వాకటి కరుణ

కలెక్టరేట్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన విజయవంతంగా ముగిసిందనీ, సవరించిన రెవెన్యూ రికార్డుల వివరాలను ఆన్‌లైన్‌లో కూడా ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా ఉండేలా చూడాలని రాష్ట్ర భూ పరిపాలన డైరెక్టర్ వాకటి కరుణ అధికారులకు సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళనపై జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకటి కరుణ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అధికారులంతా కష్టించి పని చేయడం ద్వారా ప్రక్షాళన కార్యక్రమం విజయవంతమైందన్నారు. అందుకు కృషి చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. మ్యానువల్‌గా సవరించిన రికార్డుల ప్రకారం ఆన్‌లైన్‌లో కూడా రికార్డులను సవరిస్తూ.. ఎక్కడ కూడా గతంలో మాదిరిగా తప్పులు ఉండకుండా చూడాలన్నారు. ఈ నెల 26 నుంచి రైతులందరికి భూముల వివరాలతో కూడిన కొత్త పాస్‌పుస్తకాలను ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నెల 25 నాటికి సవరించిన రికార్డుల ప్రకారం ఆన్‌లైన్‌లో కూడా రికార్డులను సవరిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉండే పాస్‌పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రక్షాళనలో గుర్తించిన ప్రభుత్వ, వక్ఫ్, అసైన్డ్, అటవీ భూముల వివరాలను సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెడుతున్న పెట్టుబడి పథకం విజయవంతం కావాలంటే భూముల వివరాల లెక్క పక్కాగా ఉండాలన్నారు. భవిష్యత్తులో భూముల క్రయ విక్రయాలు కోర్ బ్యాంకింగ్ పద్ధతిలో సులభంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియలో చూపిన స్ఫూర్తినే ఆన్‌లైన్‌లో సవరించే కార్యక్రమంలోను చూపించి, ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి డీఆర్ఓ పద్మయ్య, పెద్దపల్లి ఆర్డీఓ అశోక్‌కుమార్, తహసీల్దార్లు అనుపమరావు, రజిత, పద్మావతి, సురేశ్, హన్మంతరావు, శ్రీనివాసరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.